ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 09, ఏప్రిల్ 2025 16 పేజీలు



# భద్రాద్రి దేవస్థానంలో.. సదస్యం, మహాదాశీర్వచనం

## తన్మయత్వంతో పులకరించిన భక్తజనం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 30వ తేదీన ప్రారంభమైన వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సీతారాముల కళ్యాణం, సోమవారం రామయ్య పట్టాభిషేకం వైభవంగా జరిగాయి. ఈ తరుణంలో మంగళవారం సీతారాములకు సదస్యం, మహాదాశీర్వచనం క్రతువులు శాస్త్రోక్తంగా అర్చకస్వాములు,పారాయణదారులు, వేదపండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, బాలబోగ నివేదిన,



2వ పేజీలో...

హవనం, సేవాకాలం, బలిహరణం, మంగళాశాసనం,

# కర్రెగుట్టపై బాంబులు అమర్చాం



**-ప్రజలు వేట పేరుతో కర్రెగట్టపైకి రావద్దు**
**-మావోయిస్టు నేత శాంత**

భద్రాచలం, ప్రభాతవార్త : వేట పేరుతో కర్రెగుట్టపైకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వెంకటాపురం -వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత మంగళవారం పత్రికలకు విడుదల లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తానే ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని మాట్లాడారని, ప్రజా పాలన అని చెప్పి ప్రజలు సమస్యలపై అనేక దరఖాస్తులు తీసుకుని అవి ఒక్కటి కూడా పరిష్కారం

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రతి దరఖాస్తుకు, దరఖాస్తుదారునికి రశీదు అందించాలి**

**ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు**



16వ పేజీలో...



# అడుగంటిన.. గోదావరి

## దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఎప్పుడు లేని విధంగా తగ్గిన గోదావరి నీటిమట్టం

**ఏప్రిల్ మాసంలో ఎన్నడూ ఈ స్థితిని చూడలేదంటున్న గోదావరి పరివాహక ప్రజలు**

**చేపల వేట లేక కూలీ పనులకు వెళ్తున్నామంటున్న మత్స్యకారులు**

**రానున్న వేసవి రోజుల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి ఏర్పడే అవకాశం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : గోదావరి ఎడారిగా మారనుందా... అవుననే అంటు న్నారు... గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు. మునుపెన్నడూ లేని విధంగా ఏప్రి ల్ మాసం మొదటివారంలో గోదావరి నదిలో భారీస్థాయిలో నీటిమట్టం తగ్గిపోయి ఎడారిని తలపిస్తుంది. రానున్న రోజుల్లో వేసవి కాలంలో గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలకు తీవ్ర మంచినీటి సంక్షోభం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. దుమ్ముగూడెం ఆన కట్ట వద్ద భారీ స్థాయిలో గోదావరిలో నదిలో నీటిమట్టం తగ్గిపోయి బండరాళ్ళు, ఇసుక దిబ్బలు పేలాయి. దుమ్ముగూడెం గ్రామం వద్ద బ్రిటిష్‌హయాంలో నిర్మించిన చిన్న ఆనకట్ట వద్ద గోదావరి నీరు ఇంకిపోయిన దృశ్యాలు చూసి ఆ ప్రాంత వాసులు ఆశ్చర్యపో తున్నారు. చిన్నఆనకట్ట పూర్తిగా నీటి నుంచి తేలిపోయి బండరాళ్ళతో దర్శనమిస్తుంది.

2వ పేజీలో...

## అడుగంటిన గోదారి

### (మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా దుమ్ముగూడెం, చర్ల మండలాల గ్రామాలకు మిషన్‌భగీరథ ద్వారా గోదావరి నదిలోని మంచినీళ్ళను ప్రభుత్వం ప్రతి ఇంటికి అందిస్తుంది. ఈ పరిస్థితుల్లో ఇంకా కొన్ని రోజులు గడిస్తే ఉన్న నీరు కూడా ఇంకిపోయి మంచినీటి ఎద్దటి తలెత్తే అవకాశం ఉంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా సంబంధిత అధికారులు ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోకపోతే ప్రజల గొంతు ఎండిపోవడం ఖాయంగా కనపడుతుంది. ఇంత దారుణమైన పరిస్థితులను, కారణాలను అధికారులు వెతకాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**-సీతారామ ఎత్తిపోతలతోనే ఈ దుస్థితా ..?**

దుమ్ముగూడెం గోదావరి ఆనకట్ట వద్ద అశ్వాపురం మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన సీతారామ ఎత్తిపోతల పథకం వల్లే గోదావరిలోని ఈ స్థితిలో నీటిమట్టం తగ్గిపోవడానికి కారణమని గోదావరి పరిసర ప్రాంత వాసులు అంటున్నారు. వేసవి కాలంలో గోదావరి ఆనకట్ట వద్ద నిల్వ ఉన్న నీళ్ళను సీతారామ ఎత్తిపోతల పేరుతో తరలించడం వల్లే భారీ స్థాయిలో నీటిమట్టం తగ్గిపోయిందని ఈ ప్రాంత వాసులు భావిస్తున్నారు. వేసవికాలంలో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తరలించకుండా నిలుపు దల చేయాలంటున్నారు. అలాగే ఎగువ ప్రాంతంలో భారీ స్థాయిలో ఇసుకను తవ్వి తరలించడం కూడా గోదావరిలో నీరు ఇంకిపోవడానికి కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**-అడుగంటనున్న భూగర్భజలాలు**

గత దశాబ్దాలుగా ఈ స్థాయిలో గోదావరిలో నీటిమట్టం తగ్గడం ఎప్పుడూ చూడలేదని పెద్దలు అంటున్నారు. గోదావరిలో నీరు తగ్గి ఇసుక దిబ్బలు తేలడంతో భూగర్భజలాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడుతుందని, భూగర్భజలాలు కూడా తగ్గి బోరులు ఎండిపోయి ప్రజలకు నీటి సమస్య తలెత్తుతుందని అంటున్నారు. ప్రజలతో పాటు గోదావరి పరిసర ప్రాంతంలోని ప్రజలకు మంచినీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గోదావరి ఎగువ ప్రాంతంలో నిర్మించిన ప్రాజెక్టుల కారణంగా గోదావరి నదిలో నీరు లేకుండా ఉందని, ఇదే పరిస్థితి కొనసాగిస్తూ గోదావరి దిగువ ప్రాంత గ్రామాలు కూడా తీవ్రమైన మంచినీటి సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు.

## సన్నబియ్యం పంపిణీ,పేదల సంబురం

### ...మాచన రఘునందన్

*మర్రిగూడ,8ఏప్రిల్,ప్రభాతవార్త:*



ప్రజాపంపిణీ వ్యవస్థ సన్నబియ్యం సరఫరా చేయడంపట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పౌరసరఫరాలశాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.మంగళవారం ఆయన మర్రిగూడలో చౌకదుకాణాలవద్ద రేషన్ తీసుకున్న లబ్ధిదారుల నుండి అభిప్రాయం సేకరించారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ప్రజలు కొందరు గతంలో రేషన్ బియ్యం వినియోగించుకున్నప్పటికీ ,మరికొందరు పలు కారణాలవల్ల అధిక ధరకు అమ్ముకున్న ఉదంతాలుఎన్నో ఆయా ప్రాంతాల్లో నమోదైన కేసులను పరిశీలిస్తే తెలుస్తుందన్నారు.కాగా ఉగాదినుంచి రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేయడంవల్ల రేషన్ బియ్యం మాఫియాకు చెక్ పెట్టగలిగామని అన్నారు.చౌక దుకాణాల ద్వారా దొడ్డ బియ్య అమ్మినన్ని రోజులూ అక్రమార్కులు దందా చేసుకునేవారిని, ఇప్పుడు లబ్ధిదారులకు సన్నబియ్యం ఇవ్వడంపట్ల ఒకింత ఆనందం,ఒకింత ఆశ్చర్యంకూడా వ్యక్తం చేస్తున్నారని రఘునందన్ వివరించారు.సన్నబియ్యం నాణ్యతపరంగా కూడా సూపర్‌ఫైన్ క్వాలిటీ అని జనబాహుళ్యం పబ్లిక్ టాక్‌గా ఉందని అన్నారు.ఇక తాము బియ్యం అమ్ముకునే ప్రసక్తి లేదని,జనం ఖరాఖండిగా చెప్పున్నారని తెలిపారు. సన్నబియ్యం అన్నంకూడా మంచిగా ఉందన్న సంతృప్తి లబ్ధిదారులు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

### ...డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

**మునుగోడు,8ఏప్రిల్,ప్రభాతవార్త:** మనుగోడు మండలంలోని మునుగోడు, కొరటికల్, గూడపూర్ పులిపలుపుల ఊకొండి,కవలాపురం గ్రామాల్లో ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తాలు,మట్టిపెల్లలు లేకుండా వద్దు ఆరబెట్టుకుని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని సూచించారు.ఏ గ్రేడ్‌కు రూ.2320ధర పొందాలన్నారు. సన్నవడ్లు పండించే రైతులకు రూ.బోనస్ అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చండూరు



వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోటి నారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపిటిసిలు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల ఆందోళన

*గట్టుప్పల్,8ఏప్రిల్,ప్రభాతవార్త:*



అంతంపేట గ్రామం నుండి తమ పాఠశాల గేడువరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి వర్షాకాలంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం పాఠశాల ముందు మట్టిరోడ్డుపై ఆందోళన చేపట్టారు.స్థానిక ఎమ్మెల్యే నిధులనుండి అంతంపేటలో చేపట్టి సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా కనీసం కొంతమేరకు తమ పాఠశాల వరకు సిసిరోడ్డు నిర్మాణం చేపట్టేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు నినదించారు.ఈ ఆందోళనలో భాగంగా గ్రామంలో బిజెపి,సిపిఎం,కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.అయ్యి విద్యార్థులు తరగతి గదినుండి ధర్నా చేయడానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు బయటికి పంపించడానికి అనుమతి ఇవ్వడం,నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని వాగ్వాదంలో ఒకరిపై ఒకరు దూషించుకోవడం కొసమెరుపు.విధులలో ఉండగా తరగతి గదులనుండి విద్యార్థులను బయటకు పంపడంపై జిల్లా ఉన్నతాధికారులు కూడా స్పందించినట్లు విశ్వసనీయ సమాచారం.

## పోషణపక్షం కార్యక్రమంపై సమావేశం

*మునుగోడు,8ఏప్రిల్,ప్రభాతవార్త:*



మనుగోడు మండలం ఎంపిడివో కార్యాలయంలో పోషణ్ పక్షం సందర్భంగా మంగళవారం మండల కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిడిపివో లావణ్యకుమారి పోషణ్ పక్షం షెడ్యూల్ వివరించారు.ఈ నెల 8నుండి 22వ తేదీవరకు అన్ని గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో లయన్ డిపార్ట్‌మెంట్స్‌అంతా కలిసి పోషణలోపాల నివారణకోసం కృషి చేయాలని అన్నారు.గర్భిణీలు,బాలింతలకు రక్తహీనత నివారణ,పోషకాహారం,బిడ్డ మొదటి వెయ్యిరోజుల ప్రాముఖ్యత విషయాలపై,తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు.పక్షం రోజులలో చేయాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో శాంతకుమారి, ఎంఈవో మల్లేష్,డిటి నరేష్; ఎంపివో స్వరూపారాణి,మండల వైద్యాధికారి మాధురి,ఎపివో నాగరాజు, ఏసిడిపివో వెంకటమ్మ,సూపర్వైజర్లు ఎం.శివేష, ఎం.నాగమణి, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, పద్మ ,విక్టోరియా,తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి దేవస్థానంలో సదస్యం, మహదాశీర్వచనం

భద్రుని మండపంలో అభిషేకం, ఆరాధన, రాజభోగం,వేదస్వస్తి ఆరాధన వంటి కార్యక్రమాలు యధావిధిగా జరిగాయి. క్రతువులో భాగంగా శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకీలో దేవస్థానంలోని ఆవరణంలో గల బేడామండపానికి భక్తుల జయజయ ధ్వానాలు, వేదమంత్రాల నడుమ తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, మండపారాధన పూజల అనంతరం వేదపండితులు, అర్చకస్వాములు రుగ్వేదం,యజుర్వేదం, సామవేదం,అదర్వవేదం, దివ్యప్రబంధం వంటి వేదవిన్నపాలు జరిపి వేదాశీర్వచనంతో క్రతువును పూర్తి చేశారు. అనంతరం స్వామి వారిని హంసవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవను నిర్వహించారు. ఈ క్రతువును చూసిన భక్తులు మంత్రముగ్ధులై తన్మయత్వంతోపులకరించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి దంపతులు, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### ....ఎంఈవో సుధాకర్‌రెడ్డి

**చండూరు,8ఏప్రిల్,ప్రభాతవార్త:** వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను ప్రభుత్వ పాఠశాలల్లో పెంచాలని మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోగల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా, పాఠశాలల పటిష్టతకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు కృషి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఎర్ల భిక్షం,కొండాపురం యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు భూతం ముత్యాలు, నెర్మటయుపిఎస్‌ప్రధానో పాధ్యాయులు దోటి మదుమోహన్ పాల్గొన్నారు.

## పోషణపక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### ....సిడిపివో లావణ్యకుమారి

**చండూరు,8ఏప్రిల్,ప్రభాతవార్త:** పోషణ పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిడిపివో లావణ్యకుమారి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.సిడిపివో లావణ్యకుమారి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీనుండి 22 వరకు పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలకు రక్తహీనతపై అవగాహన,ఎండాకాలంలో తీసుకుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతలు,మహిళలు రక్త హీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన పోషక విలువలు ఆహారం గురించి వివరించారు.పండ్లు , ఆకుకూరలు,మొలకెత్తిన గింజల్లో పోషక విలువలు ఉంటాయని తెలిపారు.ఈ నెల 22 వరకు నిర్వహించే పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బండి యాదగిరి,డిపివో,ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్లు ,అంగన్వాడీ టీచర్లు,ఏపిఎం,మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్,హెల్త్ సూపర్వైజర్లు,ఆశావర్కర్లు, పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పర్యవేక్షించిన జిల్లా అధికారులు

**మర్రిగూడ,8ఏప్రిల్,ప్రభాతవార్త:** మండలంలో ఆయా గ్రామాల్లో ఉపాధిపనులను జిల్లా సంబంధిత అధికారులు మంగళవారం పర్య వేక్షించారు. మండలంలోని కమ్మగూడ, లంకలపల్లి గ్రామాల్లో ఉపాధి ల్యాండ్ లెవలింగ్, నర్సరీ పనులను పరిశీలించారు.ఈ కార్య క్రమంలో అడిషనల్ పిడి కె.నవీన్‌కుమార్,ఏపిడి డా. యామిని,ఎంపిడివో జిసి మున్నయ్య, ఈసి వివేక్,టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు, ఏపివోలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ విద్యార్థికి ఆర్థిక సహాయం ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయులు

**పెనుబల్లి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వి యం బంజర నందు 9వ తరగతి చదువుతున్న విద్యార్థి చౌడవరం గ్రామానికి చెందిన సడియం వంశీ సోమవారం పాఠశాల అనంతరం ఇంటికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రముఖ హాస్పిటల్ నందు చేర్పించారు. వారి కుటుంబం నిరుపేద కుటుంబం కావడం వలన హాస్పిటల్ ఖర్చులు భరించడం కష్టం అని భావించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ వి యం బంజర పాఠశాల ఉపాధ్యాయులను, మండలంలోని మిగిలిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను ఆర్థిక సహాయం అందించిన వలసినదిగా కోరగా వారి అభ్యర్థన మేరకు వి యం బంజర పాఠశాల ఉపాధ్యాయులు రూ.65,000/, మండలం లోని మిగిలిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 35,000/ మొత్తం ఇప్పటి వరకు రూ.1,00,000/ ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని హాస్పిటల్ యాజమాన్యాకి అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వి.వి.రామారావు, వనమా నాగేశ్వరరావు, నాళ్ళ సురేష్ బాబు, జి. వీరాస్వామి ల కు, ఇతర ఉపాధ్యాయులకు, మిగిలిన దాతలకు పాఠశాల మరియు మండల విద్యాశాఖ తరుఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వీరందరి ఆశీస్సులతో వంశీ త్వరగా కోలుకోవాలని కోరుకోవాలని ఆకాంక్షించారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: న్యూ డెమోక్రసీ

**గుండాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**




మండలంలో రాత్రి గాలి, వాన వాన బిపత్సానికి మండలంలో పంటలు, ఇల్లులు, కరెంటు స్తంభాలు కూలిపోయాయని ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులతో సర్వేలు చేపించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని మండల తహసిల్దార్ ఇమ్మానుయేల్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు మాట్లాడుతూ మండలంలో వందలాది ఎకరాల్లో పంట నేలమట్టం అయ్యాయని అనేక చోట్ల ఇల్లు కూలిపోయాయని, విద్యుత్ ట్రాన్స్ఫారాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని అన్నారు.. మొక్కజొన్న నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేలు, మిర్చి ఎకరాకు లక్ష రూపాయలు, వరి పంటకు 50వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో కొడవటంచగ్రామంలో వర్షం కు దెబ్బతిన్న పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు యా సారపు వెంకన్న, పర్శక రవి, మానాల ఉపేందర్, బానోతు లాలు, వాగబోయిన సుందర్రావు, వాగబోయిన బుచ్చయ్య, ఎట్టి సుధాకర్, ఇసం రమేష్, ఇసం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## బీటీపీఎస్ లో శాంక్షన్ పోస్టులను మంజూరు చేయాలి

### - జెన్కో సీఎండీకి టీఎస్పీఈయూ 1535 నాయకులు వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 08:**



బీటీపీఎస్ కర్మాగారంలో శాంక్షన్ పోస్టులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్1535 నాయకులు జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా ను కోరారు. బీటీపీఎస్ సందర్శనకు మంగళవారం వచ్చిన జెన్కో సీఎండీని టీఎస్పీఈ యూ 1535 రీజినల్ అధ్యక్షులు వి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. శాంక్షన్ పోస్టులను మంజూరు చేస్తే ప్రస్తుతం పనిచేస్తున్న పలువురు కార్మికులకు ప్రమోషన్లు లభిస్తాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రమోషన్లు లేక పది,పదిహేను సంవత్సరాలుగా కార్మికులు ఒకే క్యాడర్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మాగారంలో డ్రైవర్లు, లోకో ఆపరేటర్లు, క్రేన్ ఆపరేటర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. కర్మాగారం లో భూనిర్వాసితులు ఉద్యోగాలు చేరే సమయంలో కొందరి విద్యార్హత తప్పుగా నమోదయిందని.. విద్యార్హత కు అనుగుణంగా ఉండే డెసిగ్నేషన్ తో ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జార్జ్, జాన్ రెడ్డి, సురేష్, రవిచంద్ర, సాయి బాబా, ఉపేంద్ర చారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పరామర్శలు

**కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**



కల్లూరు పట్టణం, పుల్లయ్య బంజర్ రోడ్ లో నివసిస్తున్న మైనారిటీ నాయకులు షేక్ బాజీ కు ప్రమాదం లో చెయ్యి విరగ్గ వారిని, బొడ్డి పిచ్చయ్య లను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని తగు వైద్య సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కల్లూరు పట్టణ, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ట్రేడ్ యూనియన్ మహాసభల ప్రచారం

**పెనుబల్లి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:**



వైరా పట్టణంలో ఈ నెల 13 వ తేదీన జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ. యు. సీ. ఐ.) మొదటి మహాసభల సందర్భంగా మండాలపాడు రైస్ మిల్లుల వద్ద మంగళవారం జిల్లా హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె. పుల్లారావు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీలనుదేశించి పుల్లారావు మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల మేలుకోసం సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ , స్కీమ్ వర్కర్ల సమస్యలపై చర్చించే ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘ నాయకులు రామినేని సీతయ్య పుచ్చ జోగారావు, రేగుముడి శ్రీను, పురం వెంకటేశ్వరరావు, పుచ్చ అశోక్ , కత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## చేతబడుల నెపంతో వృద్ధుడు హత్య

### -హత్యకేసును చేధించిన దుమ్ముగూడెం పోలీసులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



చేతబడులు చేస్తున్నాడనే నెపంతో ఒక వృద్ధుడిని హత్య చేసి చెరువుల్లో పడవేసిన సంఘటన కేసును దుమ్ముగూడెం పోలీసులు చేధించారు. దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం దుమ్ముగూడెం మండలంలోని జెడ్.వీరభద్రాపురం గ్రామానికి చెందిన కొమరం రాముడు (62) అనే వ్యక్తి మార్చి 11వ తేదీ రాత్రి నుంచి అదృశ్యమవ్వడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలు బంధువుల వద్ద వెతక సాగారు. కానీ అతని ఆచూకీ తెలియకపోవడంతో మార్చి 16వ తేదీన భార్య లక్ష్మీదేవీ దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దుమ్ముగూడెం పోలీసులు క్రైంనెం.36/25 మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు. అదే గ్రామానికి చెందిన కొమరం వెంకటేశ్వరరావు మణుగూరు మండలం చిన్నరాయిగూడెం గ్రామానికి చెందిన పద్దం బాలరాజులను అనుమానితులుగా గుర్తించారు. ఇన్ని రోజులు వారిద్దరూ పరారీలో ఉండగా ... మంగళవారం జడ్.వీరభద్రాపురం గ్రామానికి చెందిన ఒక పెద్ద మనిషి ప్రభుత్వ ఉద్యోగి ద్వారా వారు ఇరువురు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో లొంగిపోయారు. కొమురం రాముడిని హత్య చేసిన నేరాన్ని అంగీకరించారు. వారు ఇరువురు చెప్పిన వివరాలతో పోలీసులు గ్రామ సమీపంలోని చెరువు వద్దకు గత ఈతగాళ్ళను తీసుకుని వెళ్ళి వెతకసాగారు. జడ్.వీరభద్రాపురం గ్రామానికి చెందిన కొమరం వెంకటేష్ నిందుతులు ఇరువురు కొమురం రాముడిని మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. కొమరం వెంకటేష్ కుటుంబసభ్యులు అనారోగ్యం పాలు అవ్వడం, అన్నయ్య వెంకటేష్ చర్ల మండలం గోగుబాక వద్ద మృతిచెందడం తదితర కారణాలతో సొంత బాబాయి కొమురం రాముడు తన కుటుంబసభ్యులకు మంత్రాలు చేసి ఇబ్బందుల పాలు చేస్తున్నాడని, ఎలాగైనా హతమార్చాలని నిర్ణయించుకుని తనకు వరుసకు బావమరిది అయిన బాలరాజును సంప్రదించి రాముడిని హత్య చేయాలని భావించారు. మార్చి 11వ తేదీ రాత్రి సమయంలో మృతుడు రాముడికి మద్యం సేవించడానికి అని గ్రామశివారులోని చెరువుకట్టకు తీసుకుని వెళ్ళి మద్యం త్రాగించి మద్యం మత్తులో రాముడిని మెడకు తాడుతో బిగించి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసినట్లు నిందితులు తెలిపారని, మృతదేహాన్ని కాలిబస్తా సంచిలో దూర్చి మూటకట్టి ఆ మూటకు ఒక బంకమట్టితో నింపిన ఒక బస్తా సంచిని బరువుగా కట్టి అదే చెరువులో పడవేశారు. నిందితులు చూపించిన ప్రదేశంలో ఈతగాళ్ళ సహాయంతో చెరువు నీటి నుంచి రాముడు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని కుటుంబసభ్యులు గుర్తించిన అనంతరం శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రాల నెపంతో కొమరం రాముడిని హత్య చేసిన కొమరం వెంకటేష్, పద్దం బాలరాజులపై నేరపూరిత కుట్ర, హత్య, సాక్ష్యాలను తారుమారు చేయడం తదితర సెక్షన్‌ల కింద అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు దుమ్ముగూడెం సీఐ తెలిపారు.



# ముఖ్యమంత్రి పర్యటన భద్రాద్రి ప్రజల్లో నిరుత్సాహాన్ని నింపింది

**-సమస్యలపై ప్రస్తావించని అసమర్థ ప్రజా ప్రతినిధులు**

**-ప్రశ్నిస్తారనే సిపిఎం కార్యకర్తల అక్రమ అరెస్టులు**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

పట్టణ సమస్యలపై ప్రకటన చేస్తారని ఎదురు చూసిన పట్టణ ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి అభివృద్ధి పై గత ప్రభుత్వం చూపిన వివక్షతే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించిందని, భద్రాద్రి అభివృద్ధి పై ముఖ్యమంత్రి నోరు విప్పకపోవటం దుర్మార్గమని అన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చే ఆనవాయితీని కొనసాగించిన ముఖ్యమంత్రిని స్వాగతిస్తున్నామని, సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ ఓ గిరిజన కుటుంబంలో భోజనం చేయడాని అభినందిస్తున్నామని మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. అదే సందర్భంలో గత ముఖ్యమంత్రిలానే భద్రాచలం అభివృద్ధి పట్ల ఎటువంటి ప్రకటన చేయకుండా వివక్షతను ప్రదర్శించడం సరైనది కాదని అన్నారు. భద్రాచలం పట్టణ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లలేని అసమర్థ ప్రజాప్రతినిధులు ఉండడం ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు. శ్రీరామనవమికి వారం రోజులు ముందుగానే సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ సమస్యలపై ఆందోళనలు, నిరాహార దీక్షలు నిర్వహించి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రభుత్వం,పోలీసులు అక్రమ అరెస్టులు చేసి అడ్డుకోవడం అప్రజాస్వామికమైన చర్యని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత పరిష్కారం చూపకుండా బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని, దక్షిణ అయోధ్య గా పేరుగాంచిన భద్రాచాలాన్ని కావాలనే ప్రభుత్వాలు పట్టించుకుకోటం లేదని విమర్శించ్చారు. ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ప్రకటన చేస్తారని ఎదురుచూసిన ప్రజల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లారని అన్నారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణిని ప్రదర్శిస్తుందని పోలవరం ముంపు సమస్యతోపాటు ఐదు పంచాయతీల సమస్యపై ముఖ్యమంత్రి బాధ్యత తీసుకొని కేంద్రం వద్దకు అఖిలపక్షంను తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రామాలయం అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని,భద్రాచలం ఏజెన్సీ కేంద్రంగా న్యాయ కళాశాల తో పాటు స్పోర్ట్స్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసికంగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి - ఎంఈవో రమ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టును పురస్కరించుకుని ట్విన్నింగ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలంలోని జగదీష్ కాలనీ నందు గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని విద్యార్థులను ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు రమ ఆధ్వర్యంలో తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ఆఫీస్ రూము, ఆఫీసు సిబ్బంది రూము, గ్రంథాలయము, డిజిటల్ తరగతి గదులు, సైన్స్ ల్యాబ్,కంప్యూటర్ ల్యాబ్‌లను తిలకించారు. అనంతరం జరిగిన సమావేశంలో రమ మాట్లాడుతూ ... ట్విన్నింగ్ స్కూల్ ప్రోగ్రాం ఉద్దేశ్యం చిన్న పాఠశాల విద్యార్థులకు ఉన్నత పాఠశాలలో వివిధ అంశాల పట్ల అవగాహన కలిగించడం, మౌలిక వసతుల ఏర్పాటును పరిశీలించడం అని, అనేక అంశాలను విద్యార్థులు గమనించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని, ఇందుకు ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు. విద్యార్థులు సమాజాన్ని గమనించినప్పుడు మానసికంగా ఎదగడం ద్వారా వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని, వారి సాధనకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహకరించాలని హితవు పలికారు. అదేవిధంగా జగదీష్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి బోధన, బోధ నేతర అంశాలను విద్యార్థులు గమనించడం ద్వారా వారి జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రోగ్రాం జగదీష్ కాలనీ పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చక్కటి ప్రతిభ కన పరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

# రోజు రోజుకు తగ్గిపోతున్న ఉపాధి పని -వ్యకాస

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం ముసలమడుగు పంచాయతీ రామాపురంలో పనిచేస్తున్న ఉపాధి కార్మికులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 2023, 24 తో పోలిస్తే గత సంవత్సరంలో బాగా తగ్గిపోయాయని, 2025 పని అందరికీ చూపించలేని పరిస్థితి ఉందని,పని ప్రదేశం 10 కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుందని, ఆటో చార్జీలకు రూ.80లు పోతే కూలి 100 నుండి 120 మట్టికే పడుతుందని వాపోయారు. మంచినీళ్లు గాని టెంట్లు గానీ ఇతర సదుపాయం సహకారం కూడా అధికారులు అందించటం లేదని, ప్రభుత్వం నిర్ణయించిన రూ.300 రూపాయలన్నా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఎస్కే అబిదా, మహిళా సంఘం మండల కార్యదర్శి పాపినేని సరోజన, బత్తుల ద్రౌపతి, మీనా, సాధికా, బత్తుల శ్రీను, రావుల పెల్లి ఈశ్వరయ్య, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలను సమీక్షించిన తహసిల్దార్ అశోక్‌కుమార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పలు కాలనీల్లో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ మంగళవారం విస్తృతంగా పర్యటించి త్రాగునీటి సమస్యలను సమీక్షించారు. సింగవరం, నిమ్మలలక్ష్మీపురం, వైట్‌నాగారం గ్రామాలను గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌తో కలిసి సందర్శించారు. 4 బోర్‌వెల్స్‌కు గాను ఒక దానికి ఫ్లాషింగ్ చేయించారు. మిషన్ భగీరథ పైపులైన్‌లను లీకేజీను గుర్తించి మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తూరబాక గ్రామపంచాయతీలో మంచినీటి సమస్యకు సంబంధించి అదికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రేషన్‌షాపును తనిఖీ చేసి సన్నబియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతుందా .. లేదా అనే అంశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిర్ధవార్ కల్లూరి వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ కార్తీక్, తూరుబాక పంచాయతీ సెక్రెటరీ స్వాతి పాల్గొన్నారు.




# స్థానిక సమస్యలపై ఐటీసీ హెచ్ఆర్ మేనేజర్‌కు వినతి

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయతీలోని అఖిలపక్ష నాయకులు స్థానిక సమస్యలపై ఐటిసి పి ఎస్ పి డి. హెచ్ఆర్ జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్‌ను కలిసి సారపాక పంచాయతీలో అనేక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. భద్రాచలం వెళ్లే దారిలో బిజీ అప్రోచ్ పక్క పెద్ద పెద్ద గుంటలుగా ఏర్పడి మురికి నీరు చేరడం వలన దోమలు, పందులు చేరి ప్రజలకు అంటురోగాలు వస్తున్నందున ఆ గుంటలను మీ కంపెనీ నుండి వచ్చే ఫ్లయాష్ పీజీ లాంటి వేస్ట్‌తో గోతులు నింపి చదుని చేసి ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఐటీసీ మేనేజర్ శ్యాంకిరణ్ .. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాల దేవాలయంలో వైభవంగా సదస్యం క్రతువు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ దేవాలయమైన పర్ణశాలలో జరుగుతున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి వేద ఆశీర్వచనం (సదస్యం) కార్యక్రమాన్ని పురస్కరించుకుని వేద పండితులచే మహదాశీర్వచనంను స్వామివారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచల దేవస్థానం ఆస్థాన అధర్వణ వేదపండితులు గుదిమెళ్ళ మురళీకృష్ణమాచార్యులు పాల్గొన్నారు. అదేవిధంగా నాలుగు వేదములకు ఇరువురూ వేదపండితులు చొప్పున అలాగే దివ్య ప్రబంధం కొరకు ఒకరిని వివిధ ప్రాంతాల నుండి తీసుకొని వచ్చి మహాదాశీర్వచనంను స్వామివారికి అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వాహణలో ఆలయ ఇంఛార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు కారంపూడి కిరన్ కుమారాచార్యులు, వెంకటాచార్యులు భరద్వాజ చార్యులు, రాజగోపాలాచార్యులు, నరసింహచార్యులు పాల్గొన్నారు. అలాగే నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిత్య కార్యక్రమాలు అన్నింటిని ఆనగా నిత్యహోమం, చతు:స్థానార్చన, నిత్య పూర్ణాహుతి, బలిహరణ స్వామివారి తిరువీధి సేవ మొదలగునవి సాంప్రదాయానుసారం నిర్వహించారు.



# ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



**కొత్తగూడెం, ఏప్రిల్ 8 – ప్రభాతవార్త:**

ఈ నెల 20 వ తారీకు నుండి జరిగే సార్వత్రిక విధాన పీఠం, తెలంగాణ ఆధ్వర్యం జరిగే పది, ఇంటర్ పరీక్షలకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ డి. వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం ఐడీవోసీలోని తన ఛాంబర్ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పదవ తరగతి 720 మంది విద్యారులకు 3 పరీక్షా కేంద్రాలు, ఇంటర్ 826 మంది విద్యార్థులకు గాను 4 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు. ప్రతీ సెంటర్ లో త్రాగునీరు, టాయిలెట్స్ విద్యుత్, ఫస్ట్ ఎయిడ్ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, పోలీసు భద్రత, ఏర్పాట్ల చేయాలన్నారు. పరిక్ష జరిగే రోజులలో 144 సెక్షన్, జిరాక్స్ సెంటర్లు మూసి వేయ వేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షకు ముందు రోజే తమ సెంటర్ ను గుర్తించాలిని, పరీక్ష జరిగే రోజు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి, పోలీస్, హెల్త్, పోస్టురల్, విద్యుత్, ఆర్టీసీ, జిల్లా పంచాయతీ కార్యాలయం, మున్సిపల్ శాఖ ల నుండి అధికారులు హాజరయ్యారు.

# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**- ప్రగతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సాబీర్‌పాషా**




**కొత్తగూడెం, ఏప్రిల్ 8 – ప్రభాతవార్త:**

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపుకోసం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులను కోరారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రీమియర్ క్రికెట్ లీగ్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు క్రీడా, సంస్కృతికరంగాలవైపు దృష్టి సారించాలని సూచించారు. యువత ఆధునికపోకడలకు ఆకర్షితులవకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి భవిశ్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని భవిష్యత్తులో జరిగే రాష్ట్ర, జాతీయ స్థైపోటీల్లో రాణించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడామైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని, వారి కృషికి క్రీడాకారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, కత్తెర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల అభివృద్ధికి బలమైన అడుగు

**- గర్భిణీ మహిళలు తల్లులకు పోషణపై అవగాహన**

**- ఆరోగ్యానికి మార్గం పోషణ పక్వాడ**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 – ప్రభాతవార్త:**





పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండాలంటే చిన్ననాటి నుండే సరైన పోషకాహారం ఎంతోకీలకం ఈ లక్ష్యంతోనే ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ అభియాన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం ఈ నెల 8 నుండి ఏప్రిల్ 22వ తేదీ వరకు "పోషణ్ పక్వాడ" కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా పోషకాహారంపై అవగాహన పెంపొందించడానికి,పిల్లలు, గర్భిణీమహిళలు, మరియు తల్లులలో సజీవ చైతన్యం నింపేందుకు అంగన్వాడీ కేంద్రాలు విశేష కృషి చేస్తున్నాయనే చెప్పాలి, కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లి మండలం కిన్నెరస్టీల్,వెంకటేశ్వర కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ సంవత్సరం పోషణ్ పక్వాడ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఇందులో భాగంగా పోషకాహార ప్రదర్శన స్థానికంగా లభ్యమయ్యే కూరగాయలు,కందులు, మిల్లెట్లు ఆధారంగా తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాలను ప్రదర్శించారు.తల్లులకు మరియు మహిళలకు శరీరానికి అవసరమైన పోషకతత్వాల గురించి వివరించడమేకాకుండా సరైన ఆహార అలవాట్లు ఎలా ఉండాలో సూచనలు ఇచ్చారు. పోషణ్ పక్వాడ పథకంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి నాంది పలుకుతూ అంగన్వాడీ టీచర్ల కృషి, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో సీడీపీఓ పద్మశ్రీ, సెక్టార్ సూపర్వైజర్, సీతామంగమ్మ అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, ఏర్పుల గునమ్మ, ఆయాలు జి.పద్మ,ఎల్.గంగా,ఎం విజయలక్ష్మి తల్లులు,గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నా భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారు...

**- బరపటి శ్రీనివాస్, పట్టాభి, నుంచి నాకు ప్రాణమని ఉంది**

**- విలేకరుల సమావేశంలో సింగల్ల పద్మలత భర్త నరసింహారావు ఆవేద**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 8 – ప్రభాతవార్త:**



మండలంలోని బంగారు చిలక రెవిన్యూ గ్రామ పరిధిలో బరపటి నారాయణరావు, నాగమణి దంపతుల కుమార్తె సింగల్ల పద్మలతకు వారసత్వం ద్వారా వచ్చిన 9 ఎకరాల 28 కుంటల భూమిలో బంగారుచిలక గ్రామానికి చెందిన బరపటి శ్రీనివాస్,పట్టాభిలు ప్రధాన రహదారిపై ఉన్న 10 కుంటల భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని సింగల్ల నరసింహారావు తెలిపారు. తాను బంగారు చిలక గ్రామానికి వెళ్లినప్పుడల్లా బూతులు తిడుతూ చంపేస్తానని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. బరపటి శ్రీనివాస్ వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా భూమి నాదే అంటూ దౌర్జన్యం చేస్తున్నాడని ఇదే విషయంపై గతంలో ఎమ్మార్వో కార్యాలయంలో మాట్లాడుతుండగానే ప్రభుత్వ కార్యాలయంలోనే బరపటి శ్రీనివాస్ దాడి చేశాడని ఈ విషయంపై కొత్తగూడెం డిఎస్పి కి ఫిర్యాదు చేయడంతో డి.ఎస్.పి పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడంతో తన జోలికి భూమి జోలికి రాకుండా ఉన్నాడని మళ్లీ కొన్ని రోజుల నుంచి చంపేస్తానని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ, కలెక్టర్,స్పందించి విచారణ చేసి తనకు న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో కోరుకున్నాడు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, ఏప్రిల్ 8 – ప్రభాతవార్త:**




మంగళవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరెంట్ దార ప్రసాద్, మరియు ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రుద్రంపూర్‌లో ఎమ్మెల్యే పర్యటన

**- శేషగిరిరావు, బందెల నర్సయ్య విగ్రహాలను ఆవిష్కరించనున్న కూనంనేని**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 – ప్రభాతవార్త:**



నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి మండలం, రుద్రంపూరులో నూతనంగా ఏర్పాటు చేసిన సిపిఐ మాజీ నేతల విగ్రహాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆవిష్కరించనున్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని దశాబ్దాల క్రితం రుద్రంపూర్ ఏరియాలో ఆవిష్కరించోకోగా దాని స్థానంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఏఐటీయూసీ మాజీ నాయకులు రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందారు. అయన విగ్రహాన్ని రుద్రంపూర్లో ఏర్పాటు చేశారు. దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని



పునప్రతిష్ఠ, బందెల నర్సయ్య విగ్రహాన్ని కూనంనేని ఆవిష్కరించనున్నారు. కూనంనేనితోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు సిపిఐ, ఏఐటీయూసీ, సి హెచ్ పి ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులను కోరారు.

# రేగల రేంజ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎఫ్‌డీఓ





**ఆళ్లపల్లి ఏప్రిల్ 08 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో కిన్నెరసాని వన్యప్రాణి విభాగం లోబాగంగా అడవిలో అభివృద్ధి పనులను జంతువులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చెక్ డ్యాం లు పీటీలు ఏర్పాటు చేశామని. ఎఫ్ డీఓ డబ్ల్యూ ఎల్ ఎం బీ బాబు, రేగళ్ల రేంజ్ ఎఫ్ఆర్ఓ జేశ్వంత్ అన్నారు. మంగళవారం కిన్నెరసాని రేగళ్ల రేంజి పరిధిలో ఉన్న అడవిలో మర్కోడు లో నర్సరీని పరిశీలించి మల్లెపల్లి తోగులో ఉన్నటువంటి చెక్ డ్యాం వాచ్ టవర్ ను రేగళ్ల నాథ్ బీట్ లో ఉన్న పీటిని పరిశీలించారు ఈ సందర్భంగా ఫారెస్ట్ సిబ్బందితో మాట్లాడుతూ ఎండాకాలంలో అడవిలో ఉన్న జంతువులకు నీటి ఎద్దడి ఉండొద్దని పీటీలలో నీరు నిల్వ ఉండే విధంగా చూడాలని వేటగాళ్ల జంతువులను వేటాడకుండా చూసే విధంగా చూడాలని అడవిలో ఉన్న జంతువులకు పీటిల దగ్గరకు నీరు తాగటానికి వచ్చే విధంగా ఉంటాయి కాబట్టి పీటిల దగ్గర సీసీ కెమెరా ఫుటేజ్ లను ఏర్పాటు చేశామని ప్రజలకు తెలియజేయాలని ఎవరైనా అడవిని నరికిన కొట్టిన పోడు భూములు ఏర్పాటు చేసిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కొత్తపోడు నరికితే తక్షణమే వారికి ఉన్న పోడు భూమి పట్టాన్ని రద్దు చేయాలని ఫారెస్టు సిబ్బందితో వారన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ బీట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాల్వంచ వికలాంగుల కాలనీలో అన్నదానం

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:**





శ్రీరామనవమి అనంతరం శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని వికలాంగుల కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. కాలనీకి చెందిన భక్తులు, మహిళలతో పాటు కాంగ్రెస్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... శ్రీరామనవమి అనంతరం జరిగే మహా పట్టాభిషేకం రోజు భక్తులకు అన్నసంతర్పణ చేయడం ఆనవాయితీ అన్నారు. అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో దిశ నాయకులు ముత్యాల విశ్వనాథం, నిర్వాహకులు బండి వెంకటేశ్వర్లు, బాదావత్ జవహర్ లాల్, జనార్ధన రెడ్డి, నూనావత్ వాసు, ఆదినారాయణ, తమ్మిశెట్టి ఏడుకొండలు, నారాయణ, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, బండి అంబేద్కర్, దిశ నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేస్వరరావు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ సెంటర్‌ను ప్రారంభించిన న్యాయవాది

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:**



ప్రశాంతినగర్ మాజీ ఎంపీటీసీ ముక్కెర శిరీష ఆధ్వర్యంలో నూతనంగా రామచంద్ర బాలికల ఉన్నత పాఠశాల పక్కన ఐటెక్ ప్లస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కంప్యూటర్ సెంటర్‌ను సీనియర్ న్యాయవాది జీవీకే మరోహర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మాజీ జెడ్పీటీసీ వసంతక్క, మేరెడ్డి జనార్ధన్‌రెడ్డి, గుండపనేని సతీస్, అశోక్‌నగర్ కాలనీ మాజీ సర్పంచ్ నరేష్, వార్డు మెంబర్ చలమల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన విశ్వామిత్ర

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్‌తో ప్రతీ రోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర మంగళవారం రాష్ట్ర పన్నుల సహాయ కమిషనర్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఆవరణలో యూడీసీ సునీత్‌లో కలిసి మామిడి మొక్కలు నాటారు. చిన్నారి చేస్తున్న మహత్తర కార్యక్రమానికి అందరూ ఆదరించాలని, చేయూతనందించి చిన్నారిని ప్రోత్స హించాలని చెప్పారు.

## చాతకొండ ఆరో బెటాలియన్‌కు రూ.20 లక్షలు మంజూరు

### - ఎంపీ వద్దిరాజు నిధుల నుంచి కేటాయింపు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చాతకొండలో గల 6వ బెటాలియన్ లో పలు అభివృద్ధి పనుల కోసం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు నిధులు కేటాయింపు లేఖను సంబంధిత అధికారులకు అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి, ఆర్.ఐ జీవి రామారావులు ఖమ్మంలో ఎంపీ రవిచంద్ర ను కలిసి కొత్తగా ఏర్పడిన బెటాలియన్ కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తే బెటాలియన్ లో సెల్యూటింగ్ డయాస్ మరియు గ్యాలరీ నిర్మాణ పనులు చేపడతామని అన్నారు , ఇవి స్థానికంగా ఉన్న విద్యార్థులకు , ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది అని తెలియజేశారు , బెటాలియన్ అధికారుల విజ్ఞప్తి మేరకు వద్దిరాజు తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ. 20 లక్షలు మంజూరు చేస్తూ అందుకు సంబంధించిన లేఖను కూడా బెటాలియన్ కమాండెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కు బెటాలియన్ కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.




## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీపై సమీక్ష సమావేశం

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫుడ్ సేఫ్టీపై సమీక్ష సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జోర్దార్ ప్రతినిధి:భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. భాస్కర్, డిఎస్పీ రామ్మోహన్, ఫుడ్ సేఫ్టీ డెసిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్ట వి.మధు వరుణ్ అదేవిధంగాకె. ఉషారాణి మరియు నాగ బండి రమేష్ ఆదేశాల మేరకు వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పూదరి శ్యాం కుమార్, ఎస్. సంపత్ కుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆహార భద్రతను మెరుగుపర్చడం, నాణ్యతను పెంపొందించడమే లక్ష్యంగా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాడిన వంట నూనెను కలెక్షన్ పాయింట్ల ద్వారా సేకరించి బయోగ్యాస్ ఉత్పత్తికి వినియోగించాలని సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ నివారణ, అత్యవసర వైద్య సేవల ప్రాధాన్యతపై స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులకు అందించారు.చిన్నా మధ్యతరహా ఆహార వ్యాపారులకు వర్తించే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పూదరి శ్యాం కుమార్ మాట్లాడుతూ... ఎండాకాలంలో చిన్న పిల్లలు ఎక్కువగా వినియోగించే ఐస్‌క్రీమ్, జ్యూస్‌ల తయారీకి ఉపయోగించే ఐస్‌గడ్డల భద్రతపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## గాలి బీభత్సం నేలరాలిన మామిడి, విద్యుత్ స్తంభాలు

**అన్నపురెడ్డిపల్లి/ చంద్రుగొండ్ర:**

అన్నపురెడ్డిపల్లి మండలం లో మంగళవారం సాయంత్రం ఒక్కసారి గా గాలి వాన భీభత్సం సృష్టించింది. భీకరమైన కాలులు రావడంతో మామిడి తొటలలోని కాయలు రాలి పోయాయి. రాజపురం లో వేప చెట్టు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటం తో కరెంట్ తీగలు తెగి పడ్డాయి. కరెంట్ సరఫరాకు అంతరాయము ఏర్పడింది. మండలంలో . జానకిపురం, రాజపురం లలో రెండవ పంట వరికోతలు ప్రారంభమవడం తో కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి.వడ్ల రాసుల పై పరదాలు కప్పి కాపాడుకునేందుకు అన్నదాతలు నానా పాట్లు పడ్డారు. వడ్ల రాశుల వరద నీటిలో కొట్టుకుపోయినయని అన్నదాతలు కొందరు ఆవేదన వ్యక్తం చేసినారు రాళ్ల వర్షం కావడంతో రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు బయటికి రాలేకపోవడంతో మరింత నష్టం వాటిల్లిందని తెలుస్తుంది



# రాజ్యాంగ పరిరక్షణ ప్రచార ఉద్యమం ప్రతి ఇంటికి చేరాలి

**- ప్రభుత్వ పాలనపై విస్తృత ప్రచారం చేయాలి**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ, శ్రావణ్ కుమార్ రెడ్డి పిలుపు**



**మధిర ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

ఎందరో మహానుభావుల ఆత్మ బలిదానాలు త్యాగాలతో ఏర్పడిన దేశానికి మార్గనిర్దేశకమైన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక పరిశీలప్పుడు శ్రావణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పరిరక్షణ ప్రచార సన్నాహక కార్యక్రమంలో భాగంగా మధిర నియోజకవర్గం కేంద్రంలో ని రెడ్డి గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన మహనీయులను, రాజ్యాంగాన్ని రచించిన మహానేత బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానకర రీతిలో మాట్లాడడం ను తీవ్రంగా ఖండించారు. స్వాతంత్ర పోరాటంలో ఎటువంటి పాత్ర నిర్వహించని బిజెపి పార్టీ నాయకులు కార్పోరేట్ శక్తుల చెప్పుచేతల్లో దేశాన్ని దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ చరిత్రను రాజ్యాంగాన్ని మార్చాలనుకునే ప్రయత్నాన్ని స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ గా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. ఏ ఐ సీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అధినాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు మతతత్వ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉన్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ను గుర్తిరగాలని అన్నారు. ప్రజలకు వాగ్దానాలతో మోసం చేసిన పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే విధంగా బలమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తమకు పదవులు దక్కడం లేదన్న అసంతృప్తిలో ఉన్న శ్రేణులకు పార్టీ తప్పనిసరిగా ప్రతి ఒక్కరి సేవలను పరిగణలోకి తీసుకుంటుందని ఆందోళన చెందవద్దని పువ్వాళ దుర్గాప్రసాద్ హితవు పలికారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, ఈ సమావేశంలో జిల్లా ఓబీసీసీఎల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల నాయకులు, ఏఎంసీ, ఆత్మ కమిటీల డైరెక్టర్లు పాల్గొన్నారు.




## గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి: డిపిఓ ఆశాలత

**బోనకల్. ప్రభాతవార్త :**



బోనకల్ గ్రామ అభివృద్ధిలోప్రజలు భాగస్వామిలు కావాలని పంచాయతీరాజ్ అధికారి ఆశాలత అన్నారు. మంగళవారం బోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో నే వన నర్సరీ.స్మశాన వాటిక. తోపాటు పలు అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి దృశ్య నర్సరీలో మొక్కలను కాపాడేందుకు ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం.సాయంత్రం మొక్కలకు నీరు అందించాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. ప్రజలు పారిపోద్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రైనేజీల్లో నిల్వ లేకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లోమంచినీటి ఎద్దడి రాకుండా మండల అధికారులు పరివేక్షణ చేసి తాగునీటిని సరఫరా చేయాలన్నారు. కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకట కోటేశ్వరరావు శాస్త్రి. పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి. పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి రొట్ట తో భూసారాన్ని పెంచుకోవచ్చు..

**- మట్టి నమూనా టెస్టులుపై రైతులకు అవగాహన కల్పించాలి..**

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దర్శనాల పుల్లయ్య**

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 8 :**



రైతులు పంట పొలాలలో పచ్చిరొట్ట పెంచి భూమిలో వేసి దున్నటం వలన భూమిలో పోషకాలు తో పాటు అధికంగా భూసారాన్ని పెంచుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దర్శనాల పుల్లయ్య రైతులకు తెలిపారు.గురువారం మండల పరిధి లో చింతకాని రైతు వేదిక లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాయిల్ శాంపిల్స్ గురించి వివరించడం జరిగిందన్నారు చింతకాని నరసింహపురం రాఘవాపురం కోదుమూరు వినీళీలీ ద్వారా పంపిణీ చేసిన లీగిగి 1010 వరి పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించి ఎన్ఎస్పి పరిధిలోని వరి పొలాలను పరిశీలించరు అనంతరం రైతులను వరి పొలాలకు ఇంకా ఎన్ని తడిలు అవసరం అవుతాయో రైతులని అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస, వ్యవసాయ విస్తరణ అధికారులు అయోష,ఫాతిమా, రాము, తేజ, కార్తీక్, కళ్యాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## గావ్ చలో బస్తి చలో అభియాన్‌ను విజయవంతం చేయాలి

**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగేశ్వరరావు**

**మధిర ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**



గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలోపట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ అధ్యక్షతన భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచెయ్యాలన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. కార్యకర్తలకు ప్రతి బూత్ స్థాయి లో కార్యకర్తలు సైనికుల్లా పని చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా మన్కి బాద్ కన్వీనర్ మార్సకట్ల స్వర్ణకర్, పాపట్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ,మహిళా మోర్చా నాయకురాలు బెల్లకొండ లలిత యువమోర్చ నాయకులు రవీంద్ర, మాధవ సాయి, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జిలుగుమాడు శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవం పట్టాభిషేకం

**మధిర ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**



మధిర మున్సిపాలిటీలో పరిధిలో గల జిలుగుమాడు శ్రీ కోదండ రామ దేవాలయం నందు శ్రీరామనవమి నవరాత్రి బ్రహ్మోత్స్నవ, శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణం, అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం శ్రీ రామచంద్రస్వామి పట్టాభిషేకం కార్యక్రమాన్నివేదమంత్రాలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు అనంత ఆచార్యులు శిష్యులతో వైదిక ఆగమన శాస్త్రోక్తంగా స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ శ్రీ రామచంద్రస్వామి వారి పట్టాభిషేక విశిష్టతను వివరించారు. రాముల వారి కళ్యాణ పట్టాభిషేకం వేడుకలను 25 ఏళ్ళు గా నిర్వహిస్తూ వస్తున్న మున్సిపాలిటీ మాజీ కో ఆప్షన్ సభ్యులు కొఠారి రాఘవరావును ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు . అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దలు మొండితోక జయాకర్, పుతుంబాక కృష్ణ ప్రసాద్, బిక్కి కృష్ణ ప్రసాద్ ,రంగశెట్టి కోటేశ్వరరావు, రామారావు, కరివేద వెంకటేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలలో సన్న బియ్యం సంబరాలు..

**- నిరుపేదల ఇళ్లల్లో కాంగ్రెస్ నాయకులు భోజనాలు..**

**చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 8 :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజనం చేయాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ గ్రామాలలో లబ్ధిదారులు సంబరాలు చేసుకుంటున్నారని గాంధీ నగర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఓర్స్ వీరభద్రం తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గాంధీనగర్ గ్రామంలో కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామంలో ఇందిరమ్మ కమిటీ నాయకులు కలిసి నకులూరి సొందు ఇంట్లో సన్న బియ్యంతో భోజనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన సన్న బియ్యం సంబరాలను ఘనంగా విజయవంతం అవుతున్నాయని తెలిపారు. సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు.రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు , గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, బూరుగడ్డ లక్ష్మీనారాయణ, కనపర్తి వెంకట్రావు, ఎస్ కే సలీం,అవుదుర్తి శంకర్, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు నకులూరి సొందు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య కళ్యాణం వేళ..... ఆర్టీసీకు కాసుల వర్షం

**-రూ.కోటి చేరువలో భద్రాచలం ఆర్టీసీ ఆదాయం**

**-వివరాలు వెల్లడించిన డిపో మేనేజర్ తిరుపతి**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 6,7వ తేదీలలో జరిగిన సీతారాముల కళ్యాణం, రామయ్య పట్టాభిషేకం మహోత్సవాలను వీక్షించేందుకు భక్తులు పోటెత్తారు. ఈ తరుణంలో భద్రాచలం ఆర్టీసీ కాసుల వర్షం కురిసింది. రూ.కోటికు చేరువలో ఆదాయం సమకూరింది. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం డిపో నుంచి ప్రత్యేక బస్సులు వివిధ రూట్‌లకు అదనంగా 78 బస్సులను నడపడం జరిగిందని, రూ.92,61,000లు సమకూరాయన్నారు. 5,6,7వ తేదీలలో మొత్తం 1,52,188 కిలోమీటర్లు బస్సులను తిప్పడం జరిగిందని పేర్కొన్నారు. సుమారు, 82,138 మంది ప్రజలు ప్రయాణించగా, అందులో 37,639 మహిళా ప్రయాణికులు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నట్లు తెలిపారు. గత సంవత్సరం పోల్చుకున్నట్లయితే రూ.16,76,000లు అదనంగా రావడం జరిగిందని, అదేవిధంగా 13,834 ప్రయాణికులు అదనంగా బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నట్లు వివరించారు. అదేవిధంగా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు, డ్రైవర్‌లకు, కండక్టర్‌లకు బస్టాండ్ ఆవరణలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులచే మజ్జిగ,పానకం, శ్రీరామనవమి రోజు ఆర్టీసీ ఉద్యోగులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారని, ఓంకార్ ట్రస్ట్ వారిచే పులిహోర, బిర్యానీ అన్నం, పానకం పంపిణీ చేశారని, త్రివేణి విద్యా సంస్థలచే మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఐటీసీ పీఎస్‌పీడీ వారిచే మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు పులిహోర, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగిందని, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ వారిచే వాలంటీర్స్ టీ షర్టు అందించడం జరిగిందని, పాకాల దుర్గా ప్రసాద్ వాలంటీర్స్ టోపీలు అందించారని తెలిపారు. శ్రీరామనవమి మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు, ప్రయాణికులందరికీ ఆహార సౌకర్యాలు అందించిన వివిధ స్వచ్ఛంద సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి అన్నారు.


ఆర్టీసీ డిఎం తిరుపతి


# గాలి వాన బీభత్సం

**-నేలరాలిన మామిడి.. దెబ్బతిన్న వరి**

**-పకృతి కన్నెర్రకు కుదేలైనా రైతన్న..**

**సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**

ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటచేతికి వచ్చే తరుణంలో పకృతి కన్నెర్ర చేయటంతో పంటలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నా రైతన్న కుదేలయ్యాడు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు పెనుబల్లి ఏంసూరు సత్తుపల్లి మండలాల్లో సోమవారం మంగళవారం సాయంత్రం వేళల్లో వర్షంతో పాటు విపరీతమైన గాలి దుమ్ము ప్రభావానికి కోతకొచ్చిన వరి పంట కోసి పొలాల్లో ఉన్న వరి ఈ వర్షం గాలి దుమ్ము వర్షం ప్రభావం వల్ల దెబ్బతినగా పై మండలాల్లో మామిడికాయలు ఈ ఏడాది కాసిన కాపు కూడా అంతంత మాత్రమే ఉన్నప్పటికీ పకృతి కన్నెర్ర చేయటం మూలంగా ఈ పంటలపై ఆశలు పెట్టుకున్నా రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి. సోమ మంగళవారాలు సాయంత్రం వేళల్లో వర్షంతో పాటువిపరీతమైన గాలి దుమ్ము రావటం మూలంగా విద్యుత్తు తీగలపై చెట్లుపడి అక్కడక్కడ విద్యుత్ తీగల కూడా తెగిపోయి విద్యుత్ సరఫరా కూడాను అంతరాయం కలిగినట్లు ఆయా గ్రామాల ప్రజలు నుండి పేర్కొంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే అప్రమత్తమై దెబ్బతిన్న విద్యుత్ వైర్లు స్థానే దెబ్బతిన్న స్తంభాలు స్థానే మరమ్మతులు చేసి విద్యుత్తును పునరుద్ధరిస్తున్నారు. మామిడి వరికి తీరని నష్టం... నియోజకవర్గ పరిధిలోని కల్లూరు పెనుబల్లి యంసూరు మండలాల్లో మంగళవారం సాయంత్రం గాలి దుమ్ముతోపాటు వచ్చిన వర్షం ప్రభావం మూలంగా పుల్లయ్య బంజరు లోకారం కల్లూరు చిన్న కోరుకొండ తదితర గ్రామాల్లో వరి మామిడి కి అపార నష్టం వాటిలినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మండలంలోని 500 హెక్టార్ల పైగా వరికి తీవ్ర నష్టం వాటిలినట్లు అలాగే మామిడి ఒక వెయ్యి ఎకరాల్లో కాసిన కాయలు నేలరాలి దెబ్బతిన్నట్లు మండల రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తుంది. పెనుబల్లి ఏం సూరు సత్తుపల్లి మండలాల్లో మామిడి దాదాపు2000 ఎకరాల్లో వరి పంట సుమారు 4000 ఎకరాల్లో ఈ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లనట్లు రైతులు పేర్కొంటున్నారు. సత్తుపల్లి మండలంలో రుద్రాక్ష పల్లి గ్రామానికి చెందిన ధారావతు కృష్ణ అనే వ్యక్తి 30 ఎకరాల్లో మామిడి పంట నేలరాలి దాదాపు 15 లక్షల రూపాయల నష్టం వాటిలినట్లు రైతు లబోదిబో అంటున్నాడు. ఈ రైతు రెండు రోజులలో మామిడికాయలు కోసి మార్కెట్ కు తరలిద్దామని ఆలోచనలో ఉండగా పకృతి కన్నెర్రచేయడంతో మంగళవారం నాటి గాలి వర్షం దుమ్ము ప్రవాహానికి రైతుకు తీవ్రనష్టం ఏర్పడింది. ఈ పంటలే కాకుండా మొక్కజొన్న అరటి చెరుకు మిర్చి తదితర పంటలకు కూడాను ఈ వర్షం గాలి దుమ్ము తీరం నష్టం చేకూర్చిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటల చేతికొచ్చిన తరుణంలో పకృతి కన్నెర్ర చేసి రైతును కోలుకో లేని దెబ్బతీయటంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు తీవ్ర ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు రోజులపాటు వచ్చిన వర్షం గాలి దుమ్ము ప్రభావానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించి మాకు జరిగిన నష్టానికి ప్రభుత్వం ఆదుకొని న్యాయం చేయాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.





# పోషణ పక్షం సమన్వయంతో నిర్వహించాలి:

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:**

జిల్లాలో పోషణ పక్షం ( పోషణ పక్వాడ ) కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణలో భాగంగా పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ లక్ష్యం ప్రధానంగా బలహీనంగా, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల సమన్వయం అవసరమని చెప్పారు. పోషణ లోపం నివారణలో భాగంగా ఏ గ్రామంలోనూ పోషక లోపం ఉండకుండా చేయాలనే ప్రధాన భావంతో విజయవంతం చేసి పరిపూర్ణ ఆరోగ్యవంతం తయారు చేయాలని చెప్పారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో పోషక లోపం ఉన్న గర్భిణీల వివరాలను ఐసిడిఎస్ వారికి అందించాలని వారు వారికి సరైన పోషక ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ విధంగా ఐసిడిఎస్ వారు పోషకాహార లోపం మరియు ఎత్తు తక్కువగా ఉన్న పిల్లల వివరాలను వైద్య శాఖ అధికారులకు అందించాలని వారు వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పోషకాహార మేళాలో భాగంగా, వివిధ రకాల పోషకాహార వంటకాల ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. ఈ వంటకాలు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి ఉపయోగపడేలా రూపొందించాలని తెలిపారు. ఈ మేళాలో పోషకాహార నిపుణులు పాల్గొని ప్రజలకు పోషకాహారంపై సలహాలు అందించాలన్నారు. పోషకాహార మేళాలో, వివిధ రకాల పోషకాహార ఉత్పత్తులను విక్రయించాలని, ఈ ఉత్పత్తులు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి తెలిపారు. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, నగరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ దవాఖానాలలో హిమోగ్లోబిన్ పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. 12 సంవత్సరాల బాలికల నుంచి 55 సంవత్సరాల మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు. అనంతరం పోషణ పక్షం వాల్ పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళ సంక్షేమ అధికారి లేనినా, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మహిళలకు ఆహార భద్రత పై శిక్షణ నిర్వహించాలి. .

**- జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం, ఏప్రిల్ 8 - ప్రభాతవార్త:**




జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఆహార భద్రత మరియు ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ. జిల్లాలోని ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించడానికి అవసరమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఫుడ్ పాయిజన్ కేసులు ఎన్ని నమోదవుతున్నాయి, అవి కలుషిత నీటి వలన, సరిగా ఉడికించకపోవడం వలన లేదా పాడైపోయిన ఆహార పదార్థాలు ఉపయోగించటం వలన జరిగినదో నిర్ధారించాలన్నారు.100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రానున్న పది రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు వసతి గృహాల్లో పర్యటించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అవసరానికి సరిపడ వరి సాగు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పరిశ్రమల శాఖ అధికారి పృథ్వీ, కన్జ్యూమర్ ఆర్గనైజేషన్ మెంబర్లు శ్యాం కుమార్, సంపత్ కుమార్, ఆహార వ్యాపారస్తులు కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు

**-జర్నలిస్టులకు అండగా ఉంటా ... ఎమ్మెల్యే**

**-ఐజేయు సభ్యత్వానికి అనూహ్య స్పందన**

**సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :**



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించడంలో సుదీర్ఘకాలం చరిత్ర గల దేశంలోనే అతిపెద్ద జర్నలిస్ట్ యూనియన్ టీయుడబ్ల్యూజే( ఐజేయు ) అని రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా అన్నారు. సత్తుపల్లి చెర్రీస్ రెస్టారెంట్లో మంగళవారం నిర్వహించిన టియుడబ్ల్యూజే( ఐజేయు) సభ్యత్వం నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఖాదర్ మాట్లాడుతూ యూనియన్ వ్యవస్థాపకులు ప్రస్తుత రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి 40 ఏళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన యూనియన్ నడిపిస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని అందుకు ఈ యూనియన్ లో ప్రతి ఒక్క జర్నలిస్టు చేరటానికి ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. అలాగే ప్రధాన సమస్య అయినటువంటి ఇళ్ల స్థలాలు ఇల్లు జర్నలిస్టు పిల్లల విద్యకు సంబంధించిన రాయితీలు అక్కడేషన్లో రైల్వే పాసులు తదితర వాటిపై త్వరలోనే పరిష్కారం దిశగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ రామనారాయణ లు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. జర్నలిస్టులు తన గెలుపు కోసం ఎనలేని కృషి చేశారని వారి సమస్యలు పరిష్కరించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ వర్చువల్ గా మాట్లాడుతూ హామీ ఇచ్చారు. మాకుటుంబం కోసం ఎప్పుడూ అండదండగా ఉంటున్న జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వ పరంగా వారికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రెస్ క్లబ్ సెక్రటరీ చక్రపు త్రీ మూర్తులు తడికి మల్ల దేవా ఎలక్ట్రానిక్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సతీషు రామకృష్ణ కందులు గురవయ్య తదితరులు ప్రసంగించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ శ్రీకాంత్ ఐ శ్రీనివాసరావు మున్నీరు ఎస్కే పాషా అశోక్ భూరానుద్దీన్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి

### వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి
### డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతి బాయి



**ఖమ్మం ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** జిల్లా లో పని చేస్తున్న ఎం.ఎల్.ఎచ్.పి. (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ల ) లకు విధి నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాలు, ఎయిడ్స్ ,లెప్రసీ, సంక్రమణ అసంక్రమణ వ్యాధుల నిర్వహణ, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమాలు చేపట్టి ప్రజల కు నివారణ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించాలని కోరారు. అలాగే వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రజలలో అవగాహన పెంచి జాగ్రత్తలు తీసుకొనే విధంగా చూడాలని తెలిపారు.ఓ పి తప్పని సరిగా చూడాలని, విధి నిర్వహణ లో అలసత్వం వీడి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. ఈ పి ఓ డాక్టర్ రామారావు మాట్లాడుతూ ఆమ్ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ) లో అందుబాటులో యున్న (12) ఆరోగ్య సేవలు గురించి వివరించటం జరిగింది. పివో డాక్టర్ చందునాయక్ మాట్లాడుతూ రొటీన్ ఇమ్యూనైజేషన్ సెషన్ లు నిర్వహించడం, వాటిని ఈ విన్, యూ విన్ యాప్ నందు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు, పిఓ డాక్టర్ వెంకట రమణ , డెమో వి సుబ్రహ్మణ్యం, డి పి ఓ దుర్గ పాల్గొన్నారు.

# ఐఎన్టీఎస్ఓ పరీక్షా ఫలితాల్లో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులకుబహుమతుల ప్రదానం




**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 8, ప్రభాత వార్త:** ఐఎన్ ఎస్ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్) జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాలలో ఖమ్మం మమత హస్పిటల్ రోడ్ లో ని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు . 6వ తరగతి చదువుతున్న బి. వర్షిత్, 7వ తరగతికి చెందిన అక్షరశ్రీ, 8వ తరగతికి చెందిన లోహిత్ మరియు 9వ తరగతికి చెందిన సోహన్ గణేష్ గ్రాండ్ ప్రైజ్ ల్యాప్టాప్ లను దక్కించుకున్నారు, వీరితో పాటు 9వ తరగతికి చెందిన ఆశ్రిత్, 8వ తరగతికి చెందిన గోకుల్ శ్రీనాథ్, 9వ తరగతికి చెందిన కౌశిక్ రెడ్డి, 4వ తరగతికి చెందిన ఆక్షిత్ మరియు 6వ తరగతికి చెందిన శ్రీ హర్షిత మొదటి బహుమతిగా ట్యాబ్లను మరియు గోల్డ్ మెడల్స్, 7వ తరగతి చదువుతున్న సాయి సాహస్ర, 6వ తరగతికి చెందిన ఈశాన్, 3వ తరగతికి చెందిన గౌతమ్ మరియు 7వ తరగతికి చెందిన ఓం సాయి వార్షిత్, ద్వితీయ బహుమతి స్మార్ట్ వాచ్ మరియు గోల్డ్ మెడల్స్ సొంతం చేసుకున్నారు. కన్సోలేషన్ బహుమతి విభాగంలో 140మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అభినందిస్తూ తమ పాఠశాలల్లో పోటీ పరీక్షలలో గెలుపొందే విధంగా కార్యాచరణ రూపొందించడం, దానిని అనుసరిస్తూ పాఠ్యాంశాలు బోధించడం వలననే ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించగలిగామన్నారు. డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో అనుసరిస్తున్న పాఠ్య ప్రణాళిక ద్వారానే ఇటువంటి ఫలితాలు రావడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి.జి.యం. చేతన్ మాథుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్.శర్మ, నాగప్రవీణ, నీరజ, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, ఐ.పి.ఎల్ ఇన్చార్జ్ రాజశేఖరరెడ్డి, డీన్ కె.వి.ఆర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురుకుల జూనియర్ కళాశాలలో చేరుటకు మే 10న ప్రవేశ పరీక్ష

### గురుకుల విద్యాలయ ఖమ్మం జిల్లా సమన్వయ అధికారిణి రమ

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 08, ప్రభాతవార్త :** తెలంగాణ గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కళాశాలల్లో 202526 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం) ఎంపీసీ, బైపిసి, ఎంఈసి గ్రూప్ లలో చేరుటకు మే 10న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1230 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ గురుకుల విద్యాలయ ఖమ్మం జిల్లా సమన్వయ అధికారిణి బి. రమ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇతర వివరాలు, హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకొనుటకు www.tgrjdc.cgg.gov.in వెబ్ సైట్ చూడాలని, 040 24734899, 9490967222, 8008118813 నందు సంప్రదించాలని బి. రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.







## జై బాపు భీమ్ జై సం విధాన్ మండల వ్యాప్తంగా ప్రచారం

**రఘునాథపాలెం ఏప్రిల్ 8 ప్రభాత వార్త**

రఘునాథపాలెం ల లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రోగ్రాం మీద చర్చించుకుని,కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో ఈ ప్రోగ్రాం తో పాటు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ తోపాటు గురించి సమావేశం జరిగినది. మండల కమిటీ కన్వీనర్ దీప్లా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు గారు ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు గారు పిఎసిఎస్ చైర్మన్ రఘునాథపాలెం చైర్మన్ తాత రఘురాం గారు అడక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ షెడ్యూల్1 1న ఈ కార్యక్రమం ప్రారంభించి కోయచిలక మూడు గంటలకు మొదలవుతుంది అదే రోజు రేగుల చిలక కోటపాడు చిమ్మపూడి .14.న ఈర్లపూడి దొనబండ లచ్చిరాం తండా కొర్లబోడు తండా 17.న పాపటపల్లి వివర్ బంజర జీకే బంజారా.19. వివి పాలెం వేపకుంట్ల చెరువుకొమ్ము తండా..21న మంగ్యా తండా కెవి బంజర మూల గూడెం రజబ్ అలీనగర్ ఎన్వి బంజర పంగిడి..23న సూర్య తండా రామ్యా తండా పుటాని తండా కుర్ర తండ వాంకుడు తండా 25.న బద్య తండా హర్యా తండా సుకిని తండా కొర్లబోడు తండా.27న బాబూజీ తండా గద్దె కుంట రాముల తండా మల్లేపల్లి పరికల బోడు జింకల తండా..29న శివాయిగూడెం ఉదయ్ నగర్ మంచుకొండ బూడిదంపాడు మే.1న గణేశ్వరం చింతగుర్తి..3.5.25. రఘునాథపాలెం ముగింపు ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని మండల కమిటీ సూచించింది.

## ఐదు శాతం వరకు ఇంటిపన్ను రాయితీ

**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని కమర్షియల్ ఏరియాలో పర్యటించి 202526 ఆర్థిక సంవత్సరం నకు గాను ప్రాపర్టీ టాక్స్ చెల్లింపుదారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎర్లీ బోర్డ్ స్కీం ని అమలు చేస్తుంది ప్రాపర్టీ టాక్స్ ముందుగా చెల్లింపు చేసినవారికి 5!! వరకు రాయితీ అవకాశం ఉన్నందున మార్చ్ 30 లోపు చెల్లించి ఈ ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా 5!! రాయితీని పొందవచ్చునని వివరిస్తూ కమర్షియల్ ఏరియాలో అసిస్టెంట్ కమిషనర్, రెవెన్యూ సిబ్బందితో కలిసి పర్యటించి టాక్స్ చెల్లింపుదారులకి వివరించడం జరిగినది.

## మా గ్రామంలో అల్లర్లు సృష్టిస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- మీ గ్రామానికి ప్రభుత్వ పథకాలు రావాలంటే మాకు సహకరించాల్సిందే
- గిరిజన కుటుంబాల్లో చిచ్చుపెట్టిన రైజింగ్ కాంట్రాక్టర్
- మణుగూరు మండలం చినరావిగూడెం ఇసుక సొసైటీ కమిటీ సభ్యులు



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్08 ః**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక సొసైటీలకు ప్రధాన కేంద్రంగా ఉన్న పినపాక నియోజకవర్గంలో రైజింగ్ కాంట్రాక్టర్ల మధ్య అధిపత్య పోరుతో దాదాపుగా ప్రతి సొసైటీలో వర్గ విభజన జరిగి గిరిజన గ్రామాల్లో కుటుంబాల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతుంది. ఇందులో భాగంగా రెండుగా విడిపోయిన సొసైటీలు పోటాపోటీగా తమదే సొసైటీ అంటూ వరుస విలేకర్ల సమావేశాలు నిర్వహిస్తున్నారు. మణుగూరు పట్టణంలోని స్నేహాగార్డెన్స్ నందు సోమవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం గ్రామానికి చెందిన సమ్మక్క, సారక్క ట్రైబుల్ ఇసుక సొసైటీ సభ్యులు ఓ రైజింగ్ కాంట్రాక్టర్‌పై తీవ్రస్థాయిలో విరుచ్చుకుపడ్డారు. మా గ్రామంలో అల్లర్లు సృష్టిస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్ గంటా రమేష్ పై చర్యలు తీసుకోవాలన్నారు. తను ఎమ్మెల్యే అనుచరుడిని అంటూ రాత్రి వేళల్లో తమ గ్రామంలోకి వచ్చి తమ కుటుంబాలను రెండుగా చీల్చి గొడవలు పెడుతున్నాడని సొసైటీ సభ్యులు ఆరోపించారు. సదరు వ్యక్తి మీ గ్రామానికి ప్రభుత్వ పథకాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలు రావాలంటే, మీరు లబ్ధి పొందాలంటే తనకు సహకరించాలని బెదిరిస్తున్నాడని ఆవేధన వ్యక్తం చేశారు. తాను చెప్పిట్లు సొసైటీ సభ్యులు సహకరించకపోతే ఒక్కో సభ్యులు తనకు రూ.20వేలు కట్టి సభ్యులుగా తప్పుకోవాలని బెదిరించడం దారుణం అన్నారు. ఐదేండ్లుగా ఒక్కటిగా ఉన్న తమ సొసైటీ రెండుగా విడిపోవడానికి గంటా రమేష్ కారణమని, ఆ వ్యక్తి మూలంగా ఇప్పటికే అగ్రిమెంట్ చేసుకున్న రైజింగ్ కాంట్రాక్టర్ వద్ద తాము ఉపాధి కొల్పోయే పరిస్థితి ఉందన్నారు. మా గ్రామంలో ప్రశాంతంగా అన్నతమ్ముళ్లుగా, అక్కచెల్లెళ్లుగా జీవనం సాగిస్తున్న తమ మధ్య ఓ గిరిజనేతర వ్యక్తి అయిన గంటా రమేష్ చిచ్చు పెడుతున్న మూలంగా గ్రామం రెండుగా విడిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. అర్ధ రాత్రి వేళ తమ గ్రామంలోకి చొరబడి సమావేశాలు నిర్వహిస్తున్న గంటా రమేష్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని, మా సొసైటీ సభ్యులందరం కలిసి కట్టుగా ఇసుక క్వారీ నిర్వహించుకునేలా జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే తమకు న్యాయం చేయాలని చినరావిగూడెం ఇసుక సొసైటీ సభ్యులు కోరారు. ఈ సమావేశంలో కుంజా లక్ష్మీ, తెల్లం వెంకటరమణ, శ్యామల మహేశ్వరి, కుంజా ఆదిలక్ష్మీ, పాయం నాగమ్మ, సొందే నాగమణి, మడకం రత్నం, కుంజా నానమ్మ, తెల్లం కమల తదితరులు పాల్గొన్నారు.




## ఎర్త్ సైన్సెస్ యూనివర్శిటీకి అమోదంపట్ల హర్షం

- పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 08 ః**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాలేజ్ ఆఫ్ మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజ్‌ని యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్‌సైన్సెస్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అమోదం తెలపడం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా సీఎం రేవంత్‌రెడ్డికి, డీప్యూటీ సీఎంకు, జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ యూనివర్శిటీ స్థాపనతో జిల్లాకు విద్యా, పరిశోధనకు రంగంలో కొత్త దిశను తీసుకువస్తుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక ఖనిజ సంపద ఉందని, నవభారత్, బీటీపీఎస్, ఐటీసీ బీపీఎల్, హెచ్‌డబ్ల్యూపీఎం, సింగరేణి కోల్‌మైన్స్ వంటి పరిశ్రమలు ఉన్నాయని, జిల్లాలో ఎర్త్‌సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూడాలని ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించినట్లు, అంశంను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

## కొత్త కమిటీతోనే ఇసుక ర్యాంపులో తవ్వకాలు జరపాలి

- లక్షలు వద్దూ, మాకు న్యాయం చేయాలి
- మా గ్రామంలో ఆ ఇద్దరు, పాత కమిటీ వల్లనే వివాదాలు
- చినరావిగూడెం ఇసుక ర్యాంపు నూతన ఇసుక సొసైటీ సభ్యులు



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 08 ః**

మణుగూరు మున్సిపాలిటీలోని చినరావిగూడెం గ్రామం ఇసుకర్యాంపులో తవ్వకాలు పాత సొసైటీ కమిటీతో కాకుండా కొత్తకమిటీతో తవ్వకాలు జరపాలని సమ్మక్క, సారక్క ట్రైబుల్ ఇసుక సొసైటీ నూతన కమిటీ సభ్యులు అన్నారు. మణుగూరు పట్టణంలోని డీవీ గ్రాండ్ ఫంక్షన్‌హాలు నందు మంగవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 8 సంవత్సరాల క్రితం చినరావిగూడెం గ్రామంలో సమ్మక్క, సారక్క ట్రైబుల్ ఇసుక సొసైటీ ఏర్పాటుచేసుకొని ఇసుక తీయడం జరుగుతుందన్నారు. 2017లో అన్ని అనుమతులతో ఏర్పాడిన సొసైటీ చినరావిగూడెం గ్రామ గిరిజన మహిళా సభ్యులతో 10 మంది కమిటీతో ఇసుక సొసైటీని నిర్వహించడం జరుగుతుందన్నారు. కొందరు పాత సొసైటీ కమిటీ సభ్యులు గతంలో రైజింగ్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై మాపై పెత్తనం చేస్తున్నారన్నారు. రెండేళ్లకు ఒక్కసారి కమిటీ అధ్యక్షులు మారాల్సి ఉండగా కమిటీని మార్చకుండా పాత కమిటీవారు నియంతగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అందుకే నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఇసుక సొసైటీ లెక్కలు సరిగా చెప్పనందున ర్యాంపులో విభేదాలు తలెత్తాయని అన్నారు. దీంతో పాతకమిటీ రద్దుచేసి కొత్తకమిటీని ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, డీపీవో కలిసి ధరఖాస్తు చేసుకుని కోరినట్లు తెలిపారు. మాకు కొత్త రైజింగ్ కాంట్రాక్టర్ గంటా రమేష్ అన్ని రకాలుగా సహాయ సహాకారాలు అందజేస్తున్నారని అన్నారు. మాకు ఏ ఇబ్బంది వచ్చినా అదుకుంటున్నారని అన్నారు. కొందరు పాత కమిటీ సభ్యులు మా రైజింగ్ కాంట్రాక్టర్ గంటా రమేష్ కారును అడ్డుకుని కారుతోగుద్దినట్లు గొడవ చేసేందకు హడావుడి చేయడం జరిగిందన్నారు. ఇసుక సొసైటీ పాత కమిటీ సభ్యులు రైజింగ్ కాంట్రాక్టర్ శ్రీకర్, పీవీ చారిలకు కొమ్ముకాస్తూ నూతన సొసైటీ సభ్యులపైన నిరాధారణ ఆరోపణలు చేస్తూ అందరిని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. మా గ్రామంలో వారే వివాదాలు సృష్టిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన పాతకమిటీతో కాకుండా కొత్తకమిటీతో ఇసుక తవ్వాలన్నారు. జిల్లా అధికారులు మాకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కుంజా లక్ష్మీ, సొందే నర్సమ్మ, తెల్లం నాగమణి, సొందే శైలజ, తెల్లం రాధ, కుంజా దుర్గ, మిడియం వెంకటరమణ, పాల్వచ సత్తమ్మ,కుంజా సుజాత, సొందే వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 08:**



మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు పండించిన యాసంగి ధాన్యం ను అమ్ముకునేందుకు వీలుగా నెల్లిపాక సంఘ పరిధిలో ఉన్న మొండికుంట, మల్లెలమడుగు, నెల్లిపాకబంజర, రామచంద్రపురం, ఆనందపురం, చింత్రియాల, బీజీకొత్తూరు, తుమ్మలచెరువు పంచాయితీలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఓపినింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నెల్లిపాక సొసైటీ పరిధిలోని పంచాయితీల రైతులు ఈ విషయాన్నీ గమనించి మీకు కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నీతిశీ (నాణ్యత ప్రమాణాల ప్రకారం)దాన్యం అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర మరియు జీవో నెంబర్ 27 ప్రకారం సన్నధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు.ఈ కార్యక్రమం లో నెల్లిపాక సొసైటీ సిఇఓ, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## లోకల్ లారీకు కోల్ లోడింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

- సింగరేణి సీఎండీని కలిసిన లారీ ఓనర్స్, కోల్ ట్రాన్స్‌పోర్టు అసోషియేషన్ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 08 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో లోకల్ లారీలకు కోల్ లోడింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్, కోల్ ట్రాన్స్ పోర్టు అసోషియేషన్ నాయకులు సింగరేణి సీఎండీ ఎన్.బలరాంను కలిసి వినతి పత్రం అందజేసినట్లు మంగళవారం తెలిపారు. ఈలారీ ఓనర్స్ వెల్ఫేర్,కోల్ ట్రాన్స్ పోర్టు అసోషియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఇండ్లపైకి బీటీపీఎస్ డస్ట్ రాకుండా చర్యలు తీసుకోవాలి

-జెన్కో సీఎండిని కలిసిన సీపీఐ రాష్ట్ర నేత బొల్లోజు అయోధ్య చారి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్08 ః**



భద్రాద్రి థర్మల్ విద్యుత్ స్టేషన్(బీటీపీఎస్) నుంచి వచ్చే డస్ట్ మా ఇండ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి మంగళవారం మణుగూరు బీటీపీఎస్‌ను సందర్శించిన జెన్కో సీఎండీ సందీప్‌కుమార్ సుల్తానియాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇండ్లపైకి డస్ట్ విపరీతంగా వస్తుందని ప్రజలు అనేక ఇబ్బదులు పడుతన్నారని నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, చిక్కుడుగుంట గ్రామంలో మంచినీటి సంపు ఏర్పాటు చేయాలని, మద్దెలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సరెడ్డి పుల్లారెడ్డి, కామిశెట్టిరామారావు, పులిగల రమేష్, మేడా వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సహాయం అందించిన జనం కోసం మనం

**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 9:**

మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన బట్ట రవి కుమారుడు దీపక్ 11 నెలల బాబు పుట్టినప్పుడు నుంచి తలలో నీరు చేరింది. బాబుకి తరచూ అనారోగ్య సమస్య తలెత్తుతుండగా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అందించగా బాబుకి అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. రవిది నిరుపేద కుటుంబం కావడంతో ఆపరేషన్ చేయించే స్తోమత లేకపోవడంతో దాతలు ఆదుకోవాలని కోరారు.విషయం తెలుసుకున్న మణుగూరు పట్టణానికి చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ వారు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వేముల భాస్కర్,బండారు సురేష్,కొండేరు సతీష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**టేకులపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇండ్లకు పనులు మొదలు పెడుతున్నామన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు సొంతగా నిర్మించుకుంటే మంచిదని, ఎక్కువ కొలతలు పెట్టి ఖర్చు పెరిగి ఇబ్బంది పడొద్దన్నారు. అతి త్వరలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి ఇండ్లను మంజూరు చేయిస్తామని ఎలాంటి లోటుపాటులు లేకుండా నిజమైన పేదవాళ్ళని గుర్తించి పారదర్శకంగా ఎంపిక పక్రియ నిర్వహించి వారికీ ఈ పథకాన్ని అందజేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపిన విధంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. రైతును రాజు చేసే విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపడుతుందని, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణాలో సన్న బియ్యం ఉచితంగా ఇస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. లబ్ధిదారులు సొంత నిర్ణయాలతో ఇంటిని నిర్మిచుకుంటే ఖర్చు పెరగదన్నారు. ఖర్చు పెంచి నిర్మాణం చేస్తే ఇబ్బంది పడతారని వివరించారు. భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్, గృహనిర్మాణ శాఖ పిడి శంకర్, తహశీల్దార్ నాగాభవాని, ఎంపీడీఓ రవీందర్ రావు, డీఎస్ పి చంద్రభాను, ఎంపిఓ



గణేశా గాంధీ, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు సురేష్, శ్రీకాంత్, కాంగ్రెస్ నియోజక వర్గ నాయకులూ కోరం సురేందర్, మాజీ సర్పంచ్ కోరం ఉమా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భుక్యా దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం, బండ్ల రజినీ, శ్రీనివాస్, శశికల, సరిత, రజియా, శంకర్, ముచ్చా సుధాకర్, బానోత్ రవి, భద్రు, సర్దార్, లక్కినేని శ్యామ్, ధర్మయ్య, తులసి రాం, మంగీలాల్, హనుమంతు, బస్సీ, కోటి జింకల రాజు, రాందాస్, ఖానా, సుధాకర్, బానోత్ సురేందర్, సుభాష్ చంద్ర బోస్, సామినేని సాయి, శివాజీ, జాల గణేష్, వినయ్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

అకాల వర్షంతో ఇల్లందు మండలం మర్రిగూడెం. పోలారం, కొమరారం, పోచారం బోయతండా .మాణిక్యారం,ముత్తారపుకట్ట మసివాగు ప్రాంతాలలో పెనుగాలులతో వరి మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు నాయని రాజు. అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి. శ్రీ రామ్ కోటయ్య, అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి,జూకంటి గాంధీ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు అన్నారు. ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకొని నోటి కందిన ముద్ద నేలమట్టం కావడంతో ఇల్లందు మండల పరిధిలో గల రైతులు బోరున విలపిస్తున్నారు అన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కలం మీద తడిసిన గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మొక్కజొన్న పంట ఎకరాకు 25 వేల రూపాయలు వరి పంటకు ఎకరాకు 35 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు. అజ్మీర బిచ్చ. వాంకుడోత్ శంకర్. కోరం ముత్తక్క. ఇస్లావత్ కోటేష్. బుర్ర లక్ష్మయ్య. ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ దేవా. ప్రాంతీయ కమిటీ నాయకులు కుంజసమ్మన్న .భూక్య పాషా తనకం సత్యం. కాంపాటి యలంధర్ . కాంపాటి జగ్గులు . అజ్మీర ఈరు .ధరావత్ పాప .కుంజ కృష్ణ. ధరావత్ హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**- పాల్గొన్న కలెక్టర్, ఐటిడిఏ పీఓ**

**టేకులపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా మంగళవారం లచ్చగూడెం గ్రామంలోని సన్న బియ్యం లబ్దిదారులు గుమ్మడి సురేష్, శశికల ఇంట్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ భోజనం చేశారు. వారితో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అందుతున్నాయా అని వారిని అడిగారు. అతి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియ మొదలవుతుందని వారికి తప్పకుండా కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబికులు హర్షం వ్యక్తం చేసారు. అనంతరం మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి పథకం ఒక్కటే కాకుండ



ప్రభుత్వం అందించే పథకాలు అన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య, కలెక్టర్ జీతేష్ వి పటేల్, పీఓ రాహుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, ఉమా, తహశీల్దార్ నాగ భవాని, డిఎస్పీ చంద్ర భాను, ఎంపీడీఓ రవీందర్ రావు, ఎంపిఓ గణేష్ గాంధీ, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు పోగుల సురేష్, శ్రీకాంత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, రెడ్యానాయక్, వీరభద్రం, బండ్ల రజినీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

**ఇల్లందు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**



రాష్ట్రంలోని ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇల్లందు పట్టణంలో 34, మండలంలో 73 చెక్కుల ద్వారా రూ. 34.25 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. అనారోగ్యానికి గురై, ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ప్రతి కుటుంబానికి ప్రజా పాలన ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ యదళ్ళపల్లి అనసూయ, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ యంపిపి మండల రాము, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ యంపిటీసిలు పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, అరేం కిరణ్, మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు..

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**



పట్టణంలోని ఆంబజార్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తున్న షాపులపై మంగళవారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వస్తువులను విక్రయిస్తున్న షాపుల నుండి ప్లాస్టిక్, డిస్పోజల్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. 120 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం గల నాన్ ఓవెన్ బ్యాగులను మాత్రమే వాడాలని సూచించారు. కేవలం మెటీరియల్ మాత్రమే సీజ్ చేశారు. ఎలాంటి పెనాల్టీలు విధించలేదు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కోయగూడెం ఓసీ 2 ఫిట్ 2, 3 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

**- రేపాకుల శ్రీనివాస్**

**- హైకోర్టు తీర్పు అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి**

**టేకులపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

హైకోర్టు తీర్పు అమలు చేసి కోయగూడెం ఓసీ 2 ఫిట్ 2, 3 భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని భూ నిర్వాసితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం లచ్చగూడెం లో జిల్లా కలెక్టర్ ను కలిసి నిర్వాసితుల సమస్యను విన్నవించారు, ఎమ్మెల్యే కోరం కనకయ్య కూడా జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారని తెలిపారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల గిరిజన నిర్వాసితులు అన్యాయానికి గురవుతున్నారు. హైకోర్టు తీర్పు ఇచ్చినా అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం నాయకులు దొడ్డ సంపత్ కుమార్, దొడ్డ కోటేశ్వరరావు, చీమల క్రిష్ణ, దొడ్డ లక్ష్మయ్య, దనసరి భారతమ్మ,కొర్స లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# పేటలో దంచికొట్టిన వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- విరిగిపడ్డ కరెంట్ స్తంభాలు
- రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్లు,

నేలవాలిన పంటలు

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మండలంలో మంగళవారం సాయంత్రం గాలిదుమారంతో వర్షం దంచికొట్టింది. ఇప్పటికే సోమవారం సాయంత్రం, రాత్రి బలమైన గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం పడగా వర్షం తగ్గి ఊపిరిపీల్చుకునే సమయానికి మంగళవారం సాయంత్రం మరలా ఒక్కసారిగా గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలుల ప్రభావానికి పలు ప్రాంతాల్లో వృక్షాలు నేలకూలగా మరికొన్నిచోట్ల రహదారులపై అడ్డంగా చెట్లు పడిపోయాయి. అంతేకాకుండా మండలంలోని ఊట్లపల్లి, వేదాంతపురం, వినాయకపురం, ఆసుపాక, అనంతరం, పండువారిగూడెం రామన్నగూడెం తదితర గ్రామాల్లో బలమైన ఈదురు గాలులతో వర్షం పడటంతో భారీవృక్షాలు ఆర్అండ్‌బి రోడ్డుపై అడ్డంగా చెట్లు పడిపోయాయి. దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక అశ్వారావుపేట, భద్రాచలం రోడ్‌లోని 3వ కిలోమీటర్ రాయి వద్ద భారీ వృక్షం కింద పడిపోయింది. దీంతో వాహనాలు రెండు వైపులా భారీగా నిలిచిపోయాయి. ఇక గాలుల ప్రభావంతో మండలంలో సాగులో ఉన్న మామిడి సాగు రైతులకు తీవ్ర నష్టం జరిగింది. దీంతో పాటు వేరుశనగ, మొక్కజొన్న, జీడిమామిడి, మినుపు పంటలు దెబ్బతిన్నాయి. అదే విధంగా మండలంలోని కొత్తమామిళ్ళవారిగూడెంలో నల్లాని వెంకటేశ్వరావుకు చెందిన 4 ఎకరాల మునగతోట ఈదురు గాలులకు నేలమట్టం అయింది.





## విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు



ఒక్కసారిగా వీసిన రాకాసి గాలులకు చెట్టు కొమ్మలు విరిగి కరెంట్ వైర్‌లపై పడటంతో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. అశ్వారావుపేట పరిధిలో సోమవారం రాత్రి 15 స్తంభాలు విరిగినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మరలా మంగళవారం సాయంత్రం వీచిన గాలులు వర్షం ధాటికి అశ్వారావుపేట పట్టణంలోని కోనేటిబజార్‌లో విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సోమవారం రాత్రి స్తంభాలు విరగడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడగా అధికారులు శ్రిమంచి అర్ధరాత్రి 2గంటలకు విద్యుత్‌ను పునరుద్ధరించారు. మంగళవారం కూడా విద్యుత్ స ంభాలు పడిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

## రోడ్లపై నిలిచిన వర్షపు నీరు:

మండల కేంద్రం అశ్వారావుపేటలో పలుచోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవంతో పాటు మరికొన్నిచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొద్దిపాటి వర్షానికే పట్టణంలో పలు వీధులలో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేటకు మున్సిపాలిటీ హోదా వచ్చినప్పటికి డ్రైనేజీ వ్యవస్థలో మాత్రం ఏ మార్పూ లేదని ప్రజలు అంటున్నారు. పలుచోట్ల డ్రైనేజీలు చెత్తాచెదారంతో పూడిపోయి ఉండటం, ఆ చెత్తా చెదారంను, వ్యర్థాలను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేయక పోవడంతో వర్షపు నీరు వెళ్ళే దారిలేక రోడ్లపై నీరు నిలిచిపోతుంది. దీనికి తోడు పట్టణంలో సెంటర్ లైటింగ్, డ్రైనేజీ పనులు జరుగుతుండగా పలుచోట్ల అంతర్గత రోడ్లకు ప్రధాన డ్రైనేజీ అనుసంధానం చేయక పోవడం కూడా ఈ పరిస్థితికి ఒక కారణంగా తెలుస్తోంది.

ఏదిఏమైన అకాల వర్షానికి మండలంలో అనేక పంటలు దెబ్బతినగా విద్యుత్ వ్యవస్థ కూడా భారీ నష్టం జరిగింది. చేతికి అందివస్తున్న పంటలు నేలరాలడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

## ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే జారె సమీక్ష



**దమ్మపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామానికి మంచినీళ్ళకు అసౌకర్యం కలగకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తీసుకోవాల్సి న జాగ్రత్తలను అధికారులకు వివరించారు. అదే విధంగా నియోజకవర్గంలో ఎక్కడైనా బోర్లు, మోటర్‌లు అవసరమైతే ప్రతిపాదనలు అందించాల్సి ందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ సలీం, ఎఇలు సాయికృష్ణ, వరప్రసాద్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో నేలకొరిగిన వృక్షాలు

- తొలగిస్తున్న వార్డెన్ , ప్రధాన ఉపాధ్యాయులు

**దమ్మపేట రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**



మండలంలో కురిసిన అకాలవర్షాల దాటికి భారీ వృక్షాలు సైతం నేలకొరిగాయి. గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ,అంకవపాలెం లో చిందరవందరంగా భారీ వృక్షాలు పడ్డాయి. వర్షాలు పడుతున్న సమయంలో విద్యార్థినిలు ఎవరూ కూడా సమీపంలో లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని, ఎటువంటి ప్రమాదాలు సంభవించకపోవడంతో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శారద, వార్డెన్ పిఇటి నాగమణి ఊపిరిపీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఐటిడిఏ ఏటిడిడబ్ల్యువో చంద్రమోహన్ ఫోన్ ద్వారా స్పందించారు. వెంటనే గ్రామస్థులు ద్వారా లేదా ఇతర సిబ్బంది చేత నేలకొరిగిన వృక్షాలను తొలగించాలని ఆదేశించారు. సోమవారం సాయంత్రం పడిన వృక్షాలను నలుగురు వర్కర్ల సహాయంతో తొలగించే కార్యక్రమం చేపట్టారు.ఐన్పటికి మంగళవారం నాటికి కూడా పూర్తి స్థాయిలో తొలగించలేకపోయారంటే ఏ స్థాయిలో వృక్షాలు నేలకొరిగాయో అర్థమవుతుంది. దీనికి తోడుగా పాఠశాల ఆవరణాలు పూర్తిగా నీరు నిల్వ ఉండటంతో మరొక ప్రక్కన వాటిని తొలగించి , బ్లీచింగ్ చల్లించే పనిలో ఉపాధ్యా బృందం నిమగ్నుయ్యింది.ఇదే క్రమంలో మరలా మంగళవారం సాయంత్రం కూడా భారీగా ఈదురుగాలులతో వీస్తున్న గాలులకు విద్యార్థులు అవస్థలు పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థినిలకు ఎలువంటి అసౌకర్యాలు కలగకుండా పాఠశాల యధావిధిగా నిర్వహించేలా శ్రమించే ఉపాధ్యాయ సిబ్బంధి ఉండటం పట్ల గ్రామస్థులు, విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:**



దమ్మపేట మండలంలో మంగళవారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని దురదపాడు మహాలక్ష్మి అమ్మవారు, అంకమ్మ అమ్మవార్ల జాతర జరుగుతున్న నేపథ్యంలో ఆలయాన్ని జారె సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కొమ్ముగూడెం, ముష్టిబండ గ్రామాలలో రేషన్ దుకాణాలను సందర్శించి లబ్దిదారులకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో డీలర్‌లకు పలు సూచనలు చేశారు. మొండివర్రె గ్రామంలో ఓపెన్‌హార్ట్ సర్జరీ చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మస్తాన్ వలీని జారె పరామర్శించారు. అదే గ్రామంలో పైలెట్‌ప్రాజెక్టుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. దురదపాడులో అనారోగ్యంతో మరణించిన మడకం రాంబాబు, కొమ్ముగూడెంకు చెందిన సోయం వెంకటేశ్వరరావుల గృహాలను సందర్శించి చిత్రపటాలకు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ముష్టిబండలో కొండబోయిన మంగ్మ, మందలపల్లిలో కూకలకుంట అన్నపూర్ణ, నల్లకుంట గ్రామంలో ఊకే మార్తలు మరణించగా వారి పార్థివదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు కొట్టుకుపోయిన హోటల్

**దమ్మపేట రూరల్, ఏప్రియల్ 8, ప్రభాతవార్త :**

అకాలంగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి మండలంలో పలుచోట్ల భారీ స్థాయిలో నష్టం వాటిల్లగా మల్కారం పరిసర ప్రాంతాలలో రైతులు తీవ్రంగా పంటనష్టపోయారు. ఇదే క్రమంలో లచ్చాపురం పంచాయితీలో ఓ సాధారణ కుటుంబానికి చెందిన హోటల్ రేకులు గాలిలో దూసుకువెళ్ళాయి.దీంతో హోటల్ యజమాని మల్లిశెట్టి శ్రీనివాసరావు, తన భార్య జయలక్ష్మీ లబోదిబో మంటూ కన్నీటి పర్యాంతమయ్యారు. జీవనం సాగించడానికి అప్పుచేసి వేసుకున్న రేకులషెడ్డు గాలిలో కొట్టుకుపోవడంతో భయందోళనలో ఉన్నారు. దాదాపుగా 20 వేల మేరకు నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేధన చెందారు. స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు వచ్చి బాధితులను పరామర్శించి వెళ్ళారని, ప్రభుత్వం అండగా ఉండి తగిన ఆర్థిక సహాయం అందించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయండి

- కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలల్లో మిల్లుకు తరలించండి

- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆదేశం

తల్లాడ, ఏప్రిల్ 08, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచుల కొరత లేకుండా చూసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం గంగదేవిపాడు సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను తూకం వేసేందుకు ఉన్న ధాన్యాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా సంచుల కొరత ఉందని రైతులు చెప్పగా వెంటనే సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావును ఎప్పటికప్పుడు గన్నీ సంచుల కొరత లేకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించమని కోరారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. రైతులకు ఎండ లేకుండా నీడలో ఉండేలా షామియానాలు, త్రాగునీరు ఎల్లప్పుడు సిద్దంగా ఉంచాలని ఆదేశించారు. చెదురు ముదురు వర్షాలు పడే అవకాశం ఉండటంతో టార్ఫాలిన్ సంచులు, తేమ యంత్రాలు, వెయింగ్ మెషిన్లు సిద్ధంగా ఉంచాలని, కాటా వేసిన ధాన్యాన్ని 24 గంటల్లో మిల్లుకు తరలించే ఏర్పాట్లు చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు



ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్, సివిల్ సప్లై అధికారి చందన్‌కుమార్, ఏఓ ఎండి. తాజుద్దీన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, సీఈఓ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల లబ్దిదారుల యాప్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్..

మండల పరిధిలోని నూతనకల్, మిట్టపల్లి గ్రామాల్లో నూతన కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి నమోదు ప్రక్రియను జాయింట్ కలెక్టర్ బి. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుదారులను ఎంపిక చేయడం కోసం యాప్‌ను ప్రవేశపెట్టగా లబ్దిదారులను ఎంపిక చేస్తున్న తీరును పరిశీలించారు. గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్‌ను వివరాలు అడిగి తెలుసుకోగా చిన్న పిల్లలను కార్డులో నమోదు చేసే ప్రక్రియపై సందేహం రాగా, పిఎస్వోను అడిగి నివృత్తి చేసుకున్నారు. గిర్దావర్ యాప్‌లో నమోదు చేస్తున్న తీరుపై జేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

# టేకులతండా పాఠశాలలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

- 24 పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు హాజరు

- విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మీ

- అభినందించిన ఏటిడిఓ జయరుద్దీన్

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం టేకుల తండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఐటిడిఏ ఖమ్మం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలను మంగళవారం నిర్వహించారు. 3, 4, 5 తరగ తుల విద్యార్థులకు ఉద్దీపక ము టాలెంట్ టెస్ట్ నిర్వహిం చారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమ తులను, ప్రశంస పత్రాలను అందజేశారు. వారి ప్రతిభను ప్రశంసించారు. 24 పాఠశాలల నుండి తరగతికి ఒకరు చొప్పు న ఒక్కొక్క పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు హాజర య్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొని



విద్యార్థు ల ప్రతిభను పరిశీలించి ప్రశం సించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చూపిన ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటిడివో జయ రుద్దీన్, ఏసీఎంఓ రాములు, ప్ర ధానోపాధ్యాయులు రాజేశ్వరి, ఉపాధ్యాయులు రాజా నాయ క్, సపవాట్ కిషన్ నాయక్, ఎస్సిఆర్పి బాల, వివిధ పాఠశా లల ఉపాధ్యాయులు, గ్రామ స్తులు, ఏపిపిసి చైర్మన్ బుజ్జి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిపిఎస్ టేకుల తండా పాఠశా ల టీంను డిడి ప్రశంసించారు.

# ఉపాధి కార్మికులకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాదావత్ శీను

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ ప థకం పనులు నిర్వహిస్తున్న కూలీలకు ప్రభుత్వం రోజుకు కనీస వేతనంగా రూ.600 ఇవ్వాలని కామేపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బాదావత్ శ్రీను డి మాండ్ చేశారు. లాల్య తండా గ్రామంలో ఉపాధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు స్థితిగ తులను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం ఆయన మాట్లా డుతూ 70 మంది కూలీలు ప నులకు వెళుతున్నారని వారు సుమారు 7 కిలోమీటర్ల దూరం అడవికి వెళ్లి పనులలో పాల్గొం టున్నారని తెలిపారు. మహిళ లు, వృద్ధులు 7 కిలోమీటర్ల దూ రం కాలినడకన వెళ్లడం కష్టత రంగా ఉందన్నారు. అష్ట కష్టా లు పడుకుంటూ ఊరిలో ఉద యం 7 గంటలకు బయలుదేరి వెళ్తున్నారని తెలిపారు. వేసవి కాలంలో కొలతలు వేస్తుండడం తో కనీస వేతనం రూ.300 కూ డా రాని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశా రు. ఈ నేపథ్యంలో కార్మికులకు వేసవి అలవెన్సులు, టీఏ, డీ ఏలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరా ములు, రాకేష్, రవి, రమేష్, రా మారావు, నాగమణి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

- మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యవర్గ సభ్యుడు ఎన్.వి రాకేష్

కామేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:




పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తుందని మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యవర్గ సభ్యుడు ఎన్ వి రాకేష్ అన్నారు. కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో మాస్ లైన్ ఆధ్వర్యంలో మంగ ళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ ఆర్ఎస్ ఎస్, బీజేపీల ఫాసిస్టు విధానా లకు వ్యతిరేకంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. అటు మత రాజకీయాల చేస్తూ మతాల పైన రాజకీయ లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నా రు. ఈ నిరసన కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు చల్లా రాజు, రామారావు, రాము వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# సంపూర్ణ పౌష్టికాహారమే తల్లి బిడ్డలకు రక్షణ

- అంగన్వాడి సూపర్వైజర్

కారేపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



ప్రతిరోజు సంపూర్ణ పౌష్టికాహారము తీసుకుంటే తల్లి బిడ్డలకు పూర్తి రక్షణ ఉంటుందని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి అన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్ సెక్టర్ పరిధిలో లావుడియా తండ అంగన్వాడీ కేంద్రంలో పోషక పక్షం వారోత్సవాల్లో భాగంగా సోమవారం గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూవెయ్యి రోజులు అంటే ఒక స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఉన్న వయసును వెయ్యి రోజులు అంటారన్నారు. ఈ వెయ్యి రోజుల్లో గర్భిణీ సరైన పోషకాహారం తీసుకొని నెలనెలా ఆరోగ్య పరీక్షలు ప్రతి నెల బరువు పెరగడం చేయించుకున్నట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందని తెలిపారు ఆ బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం మొదలుపెట్టి అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగిస్తూ వయసుకు తగ్గ ఆహారం పెడుతూ రెండు సంవత్సరాలు పూర్తయ్యేంతవరకు ఎటువంటి అనారోగ్యాలకు గరికాకుండా ఉండేటట్లు తల్లులు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత ఏఎన్ఎం కృష్ణవేణి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజ్

- పూడికతో నిండుకున్న వైనం

- పట్టించుకోని పంచాయితీ

కారేపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో డ్రైనేజీ కాలువ దుర్గంధం వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న గ్రామపంచాయతీ ఆర్ అండ్ బి శాఖ పట్టించుకోకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్న తీరు.! వివరాల్లోకెళ్తే కారేపల్లి సినిమా టాకీస్ ముందు భాగంలో గల మురికి కాలువ జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా ఉన్న కాలువల్లో పూడిక చేరుకోవడంతో పాటు వాటిని తొలగించకపోవడంతో స్థానిక కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయి, మురికి కాలువలోనే పిచ్చి మొక్కలు ఎదిగి అడ్డుగా మారాయి. ఇకపోతే మురళి మెస్ సమీపంలో గల కాలువ నందు పూర్తిగా చెత్తాచెదారం అడ్డుగా ఉండటంతో డ్రైనేజ్ కాలువ కంపు వాసన వస్తుంది. దీంతో రహదారి మార్గం ప్రక్కన నడవాలన్నా పాదచారులకు కష్టతరంగా మారింది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ చొరవ తీసుకొని కాలువను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి
- ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి
- తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి
- కల్లూరు, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్

కల్లూరు/పెనుబల్లి, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే



రైతులకు మోళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు, నీడ ఉండేలా చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, నాణ్యతా ప్రమాణాలు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డు దరఖాస్తుదారుల విచారణ ప్రక్రియను ఆదనపు కలెక్టర్ పరిశీలించారు. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో సూర్య తేజ రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం దిగుబడి సకాలంలో పూర్తి చేయాలని, హమాలీల కొరత రాకుండా చూసుకోవాలని అన్నారు.అనంతరం వేంసూరు, పెనుబల్లి మండల తహశీల్దార్ కార్యాలయాలు సందర్శించిన అదనపు కలెక్టర్ ప్రభుత్వ భూమి రికార్డులను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కల్లూరు, ఏప్రిల్ 08, ప్రభాతవార్త:



కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డ్ లో మండలం కు చెందిన 115 మంది లబ్ధిదారులకు 29,96,500 రూపాయలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. అనంతరం కల్లూరు సహకార పరపతి సంఘం వారి ధాన్యం కొనుగోలు కేంద్రంను సీఈవో బిరవెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో తహశీల్ధార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ , వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, లక్కినేని కృష్ణ, ఆలకుంట నరసింహారావు, షుగర్ క్రేన్ అధ్యక్షులు కాస్తల నరేంద్ర, పెద్ద బోయిన శ్రీనివాసరావు, కిస్టంశెట్టి కొండలు, రాజబోయన శ్రీనివాసరావు, తాండు రాములు, పొన్నూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, పెద్ద బోయిన నరసింహారావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, నోట్ కృష్ణారెడ్డి, జక్కు కృష్ణయ్య, పట్టణ, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ఎస్ బిజెపిల మతోన్మాద విధానాలను అరికట్టాలి...

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా

సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :



ఆర్ఎస్ఎస్ బిజెపిల విద్రోహ విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి నల్ల చట్టాలను రద్దు చేయాలని, కార్మి హక్కులను కాలు రాస్తున్న ప్రభుత్వ తీరు మారాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంట శ్రీను, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ, మన దేశ కార్మిక వర్గం భద్రత కోసం,మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే, మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ,రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతుంటే, ఈ పరిస్థితులలో ఆర్ఎస్ఎస్ బిజెపి, విహెచ్పి, బజరంగ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1773లో చనిపోయిన ఔరంగ జేబు సమాధి గొడవను రేకెత్తించి, అమాయక హిందూప్రజలను రెచ్చగొట్టి,ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయని వారు విమర్శించారు. "బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్లే హిందువులు హిందువులు సమాధి వద్ద కరసేవ చేస్తారు" అనేది వారి నినాదం అని, ఈ మత విద్వేష మరియు మత విభజన వ్యవహా రమును ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్రంగా సాగిస్తూ, ఆర్ఎస్ఎస్,బిజెపిలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూ, ఓట్లు దండుకొని,ధ్వంసం చేస్తుందని వారువిమర్శించారు. నాలుగు కార్మిక లేబర్కోడ్ లు, వ్యవసాయ మార్కెటింగ్ బిల్లు,కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా బహుళ సమాక్యవాదం, లౌకికవాదం,ప్రజాస్వామ్య రక్షణ కోసం, నవ్య ఉదార వాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొరస వెంకటేష్ , దుంప రాఘవులు, సున్నం కృష్ణ, సున్నం రాజారావు,కందిమల్ల నాగప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట నరసమ్మ, జే పరిమళ నాయకులు దేవి నెక్కొండలి అలివేలు, భద్రమ్మ, ఆదం సాహెబ్ , సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వేంసూర్,ఏప్రిల్ 8, ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా గ్రామీణభివృధి సంస్థ ఎస్ ఇ ఆర్ పి వారి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏంసూర్ మండల పరిధిలోని కుంచపర్తి అమ్ముపాలెం రామన్నపాలెం ఆడచర్లపాడు తదితర గ్రామాల్లో మంగళవారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా.దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా సన్న రకం వరి పంటకు క్వింటాకు 500 రూపాయిలు బోనస్ ఇవ్వడం అనేది దేశ చరిత్రలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని,రైతులు ప్రతి ఒక్కరూ దీనిని వినియోగించుకోవాలి వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్,ఎంపీడీవో రాజారాం,ఏవో రామ్మోహన్ రావు ఏపీవో,ఏపీఎం,మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసర్ల.చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చాకాయల.సోమిరెడ్డి,మండలం కాంగ్రెస్ నాయుకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, వెంకటేశ్వరరావు,శ్రీనివాస్,రవి,రాము గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించండి

- నాణ్యతపై చర్చించిన ఐఎన్టియుసి నాయకులు

సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఉద్యోగులకు సింగరేణి సత్తుపల్లి ప్రైవేట్ క్యాంటీన్ నుండి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సంక్షేమ అధికారి దేవదాస్ తో మంగళవారం బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఐఎన్టీయూసీ నాయకులు మంగళవారం కలిసి చర్చించడం జరిగింది .సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లో విధులు నిర్వహిస్తున్న సుమారు 2500 మంది ఉద్యోగుల కోసం సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమం మరియు పౌష్టిక ఆహారం అందించాలని రెండు సంవత్సరాల కాలపరమతితో సుమారు ఒక కోటి 60 లక్షల ఖర్చుతో క్యాంటీన్ కాంట్రాక్ట్ అందించడం జరిగింది. ఉద్యోగులకు ప్రైవేట్ కాంట్రాక్ట్ క్యాంటీన్ నుండి మొదట్లో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు అందించినప్పటికీ గత కొద్ది రోజులుగా ఉద్యోగులకు అందించే ఆహార పదార్థాలు నాణ్యతగా తగ్గించాలని ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. సంబంధిత యాజమాన్యం క్యాంటీన్ పై చొరువ తీసుకొని ఉద్యోగులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , క్యాంటీన్ కమిటీ మెంబర్ రామచందర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్రరావు , నాయకులు దావూద్ , సందీప్ , రషీద్ , మోసిన్ , సుదర్శన్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.



# బిజేపి పార్టీ బలోపేతం కోసం సైనికుల్లాగా పని చేయాలి

## -బిజేపి జిల్లా నాయకులు వీరెల్లి లక్ష్మయ్య, కోటమర్తి సుదర్శన్ పిలుపు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః**

బిజేపి పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని బిజేపి జిల్లా నాయకులు వీరెల్లి లక్ష్మయ్య, కోటమర్తి సుదర్శన్ పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి కమిటి సమావేశం అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన వీరెల్లి లక్ష్మయ్య, కోటమర్తి సుదర్శన్ మాట్లాడుతూ బిజేపి నాయకులు గ్రామాలను సందర్శించి స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. కేం ద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళాలని వారు చెప్పారు. రాభోయే స్దానిక సంస్దల ఎన్నికలలో బిజేపి పార్టీ అన్ని స్దానాలలో పోటీ చేసి విజయం సాధించాలని వారు చెప్పారు. గ్రామ స్దాయి నుంచి బిజేపి పార్టీ పటిష్ట పరుస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వం బలపడేటట్లు చేయాలని వారు చెప్పారు. భారత్ వికసిత్ భారత్ దిశగా ప్రయాణం



అవుతున్న నేపథ్యంలో ప్రతి బిజేపి కార్యకర్త పార్టీ కార్యక్రమాలలో ముందుండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా నాయకులు నున్నా రవికుమార్, అనంతు ఉపేందర్‌గౌడ్, మన్నె కృష్ణారావు, మండల బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మొహినుద్దీన్, నున్నా వెంకయ్య, కందరబోయిన వెంకటరమణ, కొండా హర్షవర్దన్, ఎలిగేటి నర్సింహరావు, ఎలిగేటి వెంకటేష్, మన్నె రాధాకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు, కంటు లక్ష్మీనారాయణ, బోళ్ళ వెంకటేశ్వర్లు, రాపల్లి కొండలు, సూరేపల్లి వెంకటేశ్వర్లు, బాజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంగలితండాలో తాగునీటి కష్టాలు..

### - గేట్ వాల్ రిపేర్ రావడంతో సమస్య

**కూసుమంచి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలంలోని మంగలితండా గ్రామంలో తాగునీరు సరఫరా కావడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. సుమారు వారం రోజులనుంచి సమస్య ఉన్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని, పంచాయతీ కార్యదర్శి సమస్యను పట్టించుకోవడంలేదని, గ్రామంలో భగీరథ నీటి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రధాన వాల్ మరమ్మతులకు గురైతే కనీసం ఏ అధికారి పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి లో తాగునీరు సరఫరాలో ఏలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయాలని స్వయాన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అధికారులను అప్రమత్తం చేస్తుంటే మంగలితండాలో సమస్యమాత్రం తనకు పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరు గ్రామస్తులకు శాపంగా మారింది.

### పంచాయతీ కార్యదర్శి వివరణ..

ఇదే విషయంపై మంగలితంగా పంచాయతీ కార్యదర్శిని చరవాణిలో వివరణ కోరగా గ్రామంలో గేట్ వాల్ మరమ్మతులకు గురైన విషయం వాస్తవమేనని, వాల్ మరమ్మతుల నిమిత్తం మెకానిక్ వద్దకు తరలించామని, రిపేర్ కూడా మంగళవారం సాయంత్రం పూర్తయిందని, బుధవారం అమర్చితే గురువారం నీటి సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. అప్పటివరకు ప్రత్యామ్నాయంగా వేరే లైన్ నుంచి నీటి సరఫరా చేస్తున్నామని, కాకపోతే కాస్త తక్కువ నీరు వస్తున్నాయని తెలిపారు.

## ఉచితంగా పాలీసెట్ శిక్షణ తరగతులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 08:**

సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మణుగూరు సింగరేణి ఉన్నత పాఠశాలలో మార్చి 2025 పదో తరగతి వార్షిక పరీక్షలు రాసిన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాసరావు పాఠశాల కరస్పాండెంట్ ఎస్ రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సింగరేణి పాఠశాల విద్యార్థులతో పాటు వేరే పాఠశాలలలో చదువుతున్న సింగరేణి కార్మికుల పిల్లలకు మరియు సంఖ్యను బట్టి స్థానిక బడుగు బలహీన వర్గాల, నిరుపేద ఎస్ ఎస్ సీ విద్యార్థులకు కూడా ఈ బోధనా తరగతులలో ప్రవేశం ఇవ్వబడుతుంది. మరిన్ని వివరాలకు సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలని సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## శ్రీకాంత్ మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

### - సీపీఎం

**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:**

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్మిక వర్గ పక్షపాతి యర్రా శ్రీకాంత్ గుండెపోటుతో హఠాన్మరణం చెందడం సీపీఎంకు, కార్మిక వర్గానికి తీరని లోటని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో మంగళవారం యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...సీపీఎం ఆలిండియా మహాసభల్లో ప్రతినిధిగా ఎన్నికై మహాసభల్లో పాల్గొంటూ శ్రీకాంత్ మరణించడం విషాదకరమన్నారు. ఖమ్మం గ్రైన్ మార్కెట్లో గత 40 సంవత్సరాలుగా కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్న కార్మిక నాయకుడు యర్రా శ్రీకాంత్ అన్నారు. శ్రీకాంత్ మరణం వారి కుటుంబానికి, సీపీఎం పార్టీకి, ఖమ్మం మార్కెట్ కార్మికులకు తీరని లోటు అన్నారు. నేడు ఉదయం 10 గంటలకు గ్రైన్ మార్కెట్ వద్ద బోస్ సెంటర్ నుంచి శ్రీకాంత్ అంతిమయాత్ర ప్రారంభమవుతుందని, ఈ అంతిమయాత్రకు మండలంలోని సీపీఎం శ్రేణులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఘన నివాళులర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, మండల సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్దినేని కోటయ్య, పొన్నెకంటి సంగయ్య, పి. మోహన్ రావు, నందిగామ కృష్ణ, తోట పెద్ద వెంకట రెడ్డి, భూక్య నాగేశ్వరరావు, సుమతీ, వడ్లమూడి నాగేశ్వరరావు, పొన్నం వెంకట రమణ, రంజాన్, జక్కంపూడి కృష్ణ, యామిని ఉపేందర్, నరేష్, గాయత్రీ, రామయ్య, కొప్పుల ఉపేందర్, పీ. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

### - హెచ్చరిక బోర్డు కూడా పెట్టని ఆర్అండ్‌బి అధికారులు

**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల మద్దులపల్లి గ్రామ సమీపంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర ప్రమాదం పొంచి ఉంది. వర్షాలు వచ్చినప్పుడు ఊర్లో నుండి వచ్చే వరద నీరు చెరువులోకి వెళ్లేందుకు కల్వర్టర్లు రోడ్డుకు రెండు వైపులా ఉండేవి. రోడ్డు వెడల్పులు భాగంగా కల్వర్టు పై కట్టిన గోడలను ఆర్ అండ్ బి అధికారులుతొలగించి రోడ్డు వేయడం జరిగింది. దానితోపాటు సెంట్రల్ లైటింగ్ కూడా మంజూరు కావడంతో సెంట్రల్ లైటింగ్ తో పాటు డివైడర్ ఏర్పాటు చేయడం జరిగింది. డివైడర్ ఏర్పాటుతో రోడ్డు ఇరుకుగా మారడంతో పాటు కల్వర్టలకు రోడ్డు ఆనుకొని ఉండడంతో మూల మలుపు పక్కనే పెద్ద గుంత ఉండడం వల్ల ప్రమాదాలు జరగడానికి అవకాశం లేకపోలేదు. హైవే రోడ్డు కావడంతో హైదరాబాద్ నుండి ఖమ్మం కు వెళ్లే వెహికిల్స్ మూలమలుపు వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు జరగడానికి అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి ఇది ఇలా ఉంటే గతంలో ఇదే మూల మలుపు ప్రమాదాలు జరిగి మృత్యువాత పడిన వారి సంఖ్య పదుల సంఖ్య లో ఉన్నాయి. కావున ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి మూలమలుపు వద్ద హెచ్చరిక బోర్డులతో పాటు గుంట దగ్గర గోడలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## మండల వైద్యాధికారిగా సాయికుమార్ బాధ్యతల స్వీకరణ

**కూసుమంచి, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిగా సాయికుమార్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం డాక్టర్ సాయికుమార్ పీహెచ్ సీలో మాట్లాడుతూ తాను చింతకాని ఆరోగ్య కేంద్రం నుంచి కూసుమంచికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బందితో, మండల ప్రజలతో సమన్వయం చేసుకుంటూ బాధ్యతలు నిర్వర్తిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సిబ్బంది, మండలప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సాయికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తించిన కిషోర్ కుమార్ వైరా ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి బదిలీ అయినట్లు సమాచారం.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ జ్యోతిర్మయిరాణికి డాక్టరేట్ ప్రధానం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః**



నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణితశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ కవ్వంపల్లి జ్యోతిర్మయిరాణికి ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు గణితశాస్త్రంలో డాక్టరేట్ అందచేసారు. 'సర్టెన్ ఫిక్స్డ్ అండ్ కపుల్డ్ ఫిక్స్డ్ పాయింట్ ధీరమ్స్ ఇన్ వేరియస్ టైప్స్ ఆఫ్ మెట్రిక్ స్పేసెస్ విత్ అప్లికేషన్స్' పై సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ కవ్వంపల్లి జ్యోతిర్మయిరాణికి డాక్టరేట్ ప్రధానం చేసారు. ఉస్మానియా యూనివర్శిటి ప్రొఫెసర్ వి. నాగరాజు పర్యవేక్షణలో ఈ పరిశోధన పూర్తి చేసారు. డాక్టరేట్ పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కవ్వంపల్లి జ్యోతిర్మయిరాణిని మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, కళాశాల అధ్యాపక బృందం శాలువా కప్పి బొకేను అందచేసి ఘనంగా సన్మానించి అభినందించారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

**నేలకొండపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్తః**

చెన్నారం గ్రామం నందు మంగళవారం ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను కాంగ్రేస్, బిఆర్ఎస్ నాయకులు అందచేసారు. ప్రస్తుత ఎండాకాలం దృష్ట్యా పని ప్రదేశాలలో ఉపాధి పనుల కూలీలు నీరసపడి అనారోగ్యం పాలు కాకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను కూలీలకు అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు చింతనిప్పు సైదులు, మానుకొండ వెంకటేశ్వరరావు, జోగుపర్తి కృష్ణ, సుల్తాన్, వీరబాబు, ఎస్‌కే. మధార్, మండల బిఆర్ఎస్ నాయకులు చాగంటి మధుసూదన్‌రావు, కిలారి వెంకన్న, నల్లమల్ల పెద్దబ్బాయి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

**- ప్రతి దరఖాస్తుకు, దరఖాస్తుదారునికి రశీదు అందించాలి**

**- ఈనెల 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు**

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**





*ఖమ్మం, ఏప్రిల్ 08, ప్రభాత వార్త :*
రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వచ్చే దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్లికేషన్లు సమర్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లను పరిశీలించారు. పలువురు దరఖాస్తుదారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఏ యూనిట్ లను ఎంచుకున్నారు అని అప్లికేషన్లు క్షుణంగా చదివి పెట్టుకున్న యూనిట్ సంబంధించిన పనిలోఎంత మేరకు అనుభవం ఉన్నది, ఎలాంటి కార్యచరణ చేసుకున్నారు, కుటుంబ సభ్యుల తోడ్పాటు ఉందా అని కలెక్టర్ వాకాబు చేశారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని, ఆన్ లైన్ లో దరఖాస్తు సమర్పించేందుకు ఇబ్బందులు ఉన్న వారు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లేదా సంబంధిత మండల ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో ఆఫ్ లైన్ దరఖాస్తులు కూడా సమర్పించవచ్చని కలెక్టర్ వివరించారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ కోసం 5 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేస్తూ దరఖాస్తుదారులకు రశీదు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా ఒక రిజిస్టర్ లో వివరాలు నమోదు చేసి దరఖాస్తుదారులకు అప్లికేషన్ స్వీకరణ రశీద్ అందించాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని, అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని అన్నారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా, సుజాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్ఫలితాలు ఇస్తున్న లోన్ వరాటు ఆపరేషన్

*-తాజాగా దంతెవాడలో 26 మంది మావోయిస్టులు లొంగుబాటు-లొంగిపోయిన వారిలో రివార్డు కలిగిన ముగ్గురు మావోయిస్టు నేతలు*

*-ఇప్పటి వరకు లొంగిపోయిన 953 మంది మావోయిస్టులు-వివరాలు వెల్లడించిన డీఐపీ కమ్లోచన్‌కశ్యప్, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్*



*భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త, ప్రతినిధి*
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతేవాడ జిల్లాలో పోలీసులు, పారామిలటరీ బలగాలు నిర్వహిస్తున్న నక్సల్ నిర్మూలన ప్రచారం లోన్ వరటు (కమ్ బ్యాక్ హోమ్) సత్ఫలితాలు ఇస్తుంది. ఈ ప్రచారం స్ఫూర్తితో తాజాగా ముగ్గురు రివార్డ్ మావోయిస్టు నేతలతో సహా మొత్తం 26 మంది మావోయిస్టులు దంతెవాడ డిఆర్‌జి కార్యాలయం వద్ద లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డీఐజీ దంతెవాడ రేంజ్ కమ్లోచన్ కశ్యప్, ఎస్పీ గౌరవ్ రాయ్‌లు మాట్లాడుతూ ... లొంగిపోయిన వారిలో ప్రముఖుడు రాజేష్ కశ్యప్ ఉన్నాడని, అతను అమడై ఏరియా జోన్ మిలిషియా కమాండర్‌గా చురుకుగా ఉన్నాడని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అతనిపై రూ.3 లక్షల రివార్డును ప్రకటించిందని వెల్లడించారు. అదేవిధంగా గంపూర్ ఆర్పీసీ జనతన సర్కార్ ప్రెసిడెంట్ అయిన కోసా మాద్వి (రూ.1 లక్ష రివార్డ్), బెచాపాల్ ఆర్పీసీ సీఎన్‌ఎం సభ్యుడు ఛోటు కుంజమ్ (రివార్డ్ రూ.50 వేలు)లు లొంగిపోయినట్లు వెల్లడించారు. జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన మావోయిస్టులు అంతకుముందు వారి ప్రాంతాలలో రోడ్లు తవ్వడం, పోస్టర్లు మరియు బ్యానర్లు వేయడం, దోపిడీలు మరియు గ్రామస్థులపై దౌర్జన్యాలు వంటి నక్సలైట్ కార్యకలాపాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సమావేశంలో సిఆర్‌పిఎఫ్‌లోని వివిధ బెటాలియన్ కమాండెంట్‌లు, అదనపు పోలీసు సూపరింటెండెంట్‌లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**-లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించి అన్ని విధాల సహాయం అందిస్తాం**

లొంగిపోయిన మావోయిస్టులకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం యొక్క కొత్త పునరావాస విధానం ప్రకారం తక్షణ సహాయం మొత్తం రూ.50,000తో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, వ్యవసాయ భూమి, ఇతర అవసరమైన సౌకర్యాలు అందించబడతాయని డీఐజీ డీఐజీ దంతెవాడ రేంజ్ కమ్లోచన్ కశ్యప్ తెలిపారు. ఆర్ఎఫ్‌టీ (ఇంటెలిజెన్స్ బ్రాంచ్) దంతెవాడ, సీఆర్‌పీఎఫ్ యొక్క 111వ, 195వ, 230వ, 231వ బెటాలియన్లు ఈ మొత్తం ఆపరేషన్‌లో ముఖ్యమైన పాత్ర పోషించాయని, వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని, ఒంటరి వారటు ప్రచారంలో ఇప్పటి వరకు 224 మంది రివార్డు పొందిన మావోయిస్టులతో సహా మొత్తం 953 మంది మావోయిస్టులు లొంగిపోయి తిరిగి సమాజ స్రవంతిలోకి వచ్చారని తెలియజేశారు.

# నేడే యర్రా శ్రీకాంత్ అంతిమ యాత్ర



*ఖమ్మం ఏప్రిల్ 8, ప్రభాత వార్త:*
ఖమ్మం లో నేడు బుధవారం అమరజీవి యర్రా శ్రీకాంత్ సంతాప సభ, భారీ ర్యాలీ తో అంతిమ యాత్ర నిర్వహించనున్నారు. పేదల పక్షపాతి, కార్మిక నాయకుడు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, యర్రా శ్రీకాంత్ అంత్యక్రియలు, సంతాప సభ ను నిర్వహించనున్నారు. నేటి బుధవారం ఉదయం 0830 నిముషాలకు ఖమ్మం శ్రీనివాస్‌నగర్, అక్షయరెసిడెన్సి అపార్ట్మెంట్ నుండి అంతిమయాత్ర ప్రారంభమై, కాల్వ వద్దు స్మశాన వాటిక వరకు సాగు తుంది, అనంతరం దహన సంస్కారములు జరగనున్నాయి. ఈ సంతాప సభ అంతిమ యాత్రలో సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.అరుణ్ కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర నాయక త్వం, జిల్లా నాయక త్వం, యర్రా శ్రీకాంత్ అబి . మానులు పాల్గొననున్నారు.

# కర్రెగుట్టపై బాంబులు అమర్చాం

**-ప్రజలు వేట పేరుతో కర్రెగట్టపైకి రావద్దు**

**-మావోయిస్టు నేత శాంత**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



వేట పేరుతో కర్రెగుట్టపైకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వెంకటాపురం -వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత మంగళవారం పత్రికలకు విడుదల లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తానే ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని మాట్లాడారని, ప్రజా పాలన అని చెప్పి ప్రజలు సమస్యలపై అనేక దరఖాస్తులు తీసుకుని అవి ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదని, ప్రత్యేక తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడి ప్రాణత్యాగం చేసి సాధించుకున్నారని, సామ్రాజ్యవాదుల దళారి నిరంకుశ పెట్టుబడిదారుల భూస్వాముల ప్రయోజనాలను నెరవేర్చడానికి రైతుల భూములను, ప్రజల భూములను, ఫారెస్ట్ భూములను ఆక్రమించి అప్పజెప్పుతున్నారని ఆరోపించారు. ఆ భూముల కోసం ప్రజలు, ప్రజా సంఘాలు పోరాడుతుంటే వారిపై పోలీసులు లాఠీ చార్జీలు చేసి, అరెస్టులు చేస్తు జైల్లో వేస్తున్నారని, ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించలేదని ఒక సంవత్సరం లోపలనే తేలిపోయిందని పేర్కొన్నారు. బహుళజాతి కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడానికి బ్రాహ్మణీయ హిందూ పాసిస్టు బిజెపి కగార్ పేరుతో ప్రజలపై, ప్రజా సంఘాలపై, మావోయిస్టు పార్టీపై దాడులు కొనసాగుతున్నాయని, అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ కూడా మా పార్టీపై దాడులు కొనసాగిస్తున్నారని, కగార్ ఆపరేషన్ పేరుతో చేస్తున్న దాడులలో అనేక మంది మా పార్టీ నాయకత్వం, పిఎల్‌జిఎతో పాటు, సాదారణ ప్రజల వరకు బూటకపు ఎన్కౌంటర్‌లో అమరులు అవుతున్నారని, ఇందులో ఆదివాసీ ప్రజలే చాలా మంది ఉన్నారని ఆరోపించారు. ఈ కగార్ దాడి నుండి రక్షణ పొందడానికి మేము కర్రెగట్టపై బాంబులు అమర్చామని, ఈ విషయం ప్రజలకు వివిధ రూపాల్లో తెలియజేశామని, అయినప్పటికి కొద్దిమంది ఆదివాసి, ఆదివాసేతర ప్రజలను పోలీసులు మాయమాటలు చెప్పి నమ్మిస్తూ డబ్బులు ఇస్తూ ఆశలు కల్పిస్తూ ఇన్‌ఫార్మర్ గా మార్చుకొని షికారు పేరుతో కర్రెగుట్టపైకి పంపిస్తున్నారని, మా రక్షణ కోసం అమర్చిన బాంబులో పడి చనిపోతున్నారని, కొంతమంది గాయపడుతున్నారని తెలిపారు. ప్రజలు పోలీసుల మాయమాటలు నమ్మి ఎవరు ఇన్ పార్మర్ గా మారవద్దని, కుటుంబాలను కష్టాలపాలు చేయకండని, పోలీసులు మాయమాటలు చెప్పి నమ్మిస్తారని, వారి వలలో పడి కర్రెగుట్టపైకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు మంగళవారం శాంత పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడా కార్యక్రమాలు

**...8 నుండి ఈనెల 22 వరకు నిర్వహించాలి సిడిపిఓ..**



*. సత్తుపల్లి ఏప్రిల్ 8 ప్రభాతవార్త*
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఈనెల ఎనిమిదో తారీకు నుంచి 22 తారీకు వరకు అంగన్వాడీ కేంద్రాల్లో 15 రోజులు పాటు పోషన్ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహించాలని సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఎన్ కనకదుర్గ సిబ్బందికి సూచించారు. 15 రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిదని దీనిలో భాగంగా కిష్టారం సర్కిల్లో 18వ వార్డులో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటి 1000 రోజులపై దృష్టి పెట్టాలిలబ్ధిదారుల మాడ్యూల్ ను ప్రజాదారణ పొందించు శ్యామ్ మామ్ పిల్లలు మాడ్యూల్ అమలు ద్వారా పోషకాహార లోప నివారపిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవన శైలిమొదలగు అంశాలపై దృష్టి సారించాలి పిఓ కనకదుర్గ సూచించారు. కేంద్రం పరిధిలోని రెండు సంవత్సరాల లోపు పిల్లలను గర్భిణీ స్త్రీలను బరువులు తీయించి కుటుంబ సభ్యులకు వారి పోషణస్థితి గురించి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది.